www.quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 189 | ఆదివారం, మార్చి 31 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## అట్టహాసంగా భారతరత్న

# పురస్కారాలు

- పివికి భారతరత్నను అందుకున్న కుమారుడు
- నేడు అద్వానీకి ఇంటికి వెళ్లి అందచేయనున్న రాష్ట్రపతి



**న్యూఢిల్లీ, క్విక్ టుడే :** రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో దివంతగ ప్రధాని పివి నరసింహా రావుకు భారతరత్న పురస్కారం అందించారు. ఈ ఏడాది పలువురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాలను ప్రకటించింది. వారిలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత ఎం ఎస్ స్వామినాథన్, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ ఉన్నారు. న్యూఢిల్లోని రాష్ట్రపతి భవన్‌లో ఈ పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా ప్రదానం చేశారు. ఆ పురస్కారాలను వారి కుటుంబ సభ్యులు అందుకున్నారు. ఆ క్రమంలో పీవీ నరసింహారావుకు ప్రకటించిన భారతరత్న పురస్కారాన్ని ఆయన కుమారుడు పీవీ ప్రభాకరరావు అందుకున్నారు. చరణ్ సింగ్, స్వామినాథన్, కర్పూరీ ఠాకూర్‌ల పురస్కారాలను వారి కుటుంబ సభ్యులు అందుకున్నారు. ఈ భారతరత్న పురస్కార కార్యక్రమానికి ప్రధాని మోడీ, అమిత్‌షాలతో పాటు పలువురు



కేంద్ర మంత్రులతోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అద్వానీకి పురస్కారం ప్రకటించినా ఆరోగ్యం, వయసు పైబడడంతో ఆయన మాజరు కాలేదు. ఆయనకు ఆదివారం నేరుగా ఇంటికి వెళ్లి రాష్ట్రపతి స్వయంగా పురస్కారం అందిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రదాని మోడీ కూడా పాల్గొంటారు. ఆలస్యం అయినా మట్టిలో మాణిక్యం పీవీ నరసింహారావు కు భారతరత్న ఇవ్వడం మంచి పని అని ఆయన మనవడు పీవీ సుభాష్ న్యూఢిల్లీలో పేర్కొన్నారు. భారత ప్రధానిగా దేశం కోసం, ప్రజల కోసం ఆయన చేసిన మంచి సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి.. ఆయనకు ఈ పురస్కారాన్ని ప్రకటించిందని తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పీవీ నరసింహారావుకు ఎంత అన్యాయం జరిగిందో అందరికీ తెలిసిందేనని ఆయన చెప్పారు. ప్రధానిగా పీవీ నరసింహారావు చేసిన మంచి పనులను వారి ఖాతాలో వేసుకొని.. చెడు జరిగిందటూ పీవీని అవమానించారని ఆయన ఈ సందర్బంగా ఆవేదన వ్యక్తం చేశారు. అయితే పీవీకి భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిన నేపథ్యంలో ప్రధాని మోదీకి ఈ సందర్బంగా సుభాష్ రావు ధన్యవాదాలు తెలిపారు. మా తండ్రి పీవీ నరసింహారావుకు భారతరత్న రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన కుమార్తె శారదా దేవి వెల్లడించారు. పీవీకి భారతరత్న ప్రకటించడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.



## ఎండిన పంటల

# పరిశీలనకు కెసిఆర్

- నేడు జనగామ,భువనగిరి జిల్లాల్లో పర్యటన
- పంటలు పరిశీలించి రైతులతో ముఖాముఖి



**హైదరాబాద్, క్విక్ టుడే :** సాగునీరు అందక పంటలు ఎండిపో యి, అకాల వర్షాలతో దెబ్బతిని అల్లాడు తున్న రైతాంగానికి ధైర్యాన్ని నూరిపో సేందుకు బీఆర్ఎస్ అధినేత కే చంద్రశే ఖర్‌రావు స్వయంగా రంగంలోకి దిగుతు న్నారు. పలు జిల్లాల్లో ఎండిన పంటల ను పరిశీలించి రైతులను ఓదార్చను న్నారు. ఆదివారం ఆయన నేరుగా రైతు ల వద్దకు వెళ్లి, మీకు మేము అండగా ఉంటామన్న భరోసా కల్పించ నున్నారు. సూర్యాపేట, నల్లగొండ, జనగామ జిల్లాల్లోని పలు మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. ఆదివారం ఉదయం 8:30 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లి నుంచి జిల్లాల పర్యటనకు రోడ్డు మార్గంలో బయల్దేరుతారు. జనగామ జిల్లాలోని ధరావత్ తండాకు ఉదయం 10:30 గంటలకు చేరుకుంటారు. అక్కడ ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. 11:30 గంటలకు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి మండలం, అర్వపల్లి మండలం, సూర్యాపేట రూరల్ మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు సూర్యాపేట రూరల్ మండలం నుంచి బయల్దేరి.. 1:30 గంటల వరకు సూర్యాపేట నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులోనే లంచ్ చేయనున్నారు. 3 గంటలకు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుంచి నల్లగొండ జిల్లాకు బయల్దేరుతారు. సాయంత్రం 4:30 గంటలకు నిడమనూరు మండలానికి చేరుకుని ఎండిపోయిన పంటలను పరిశీలించనున్నారు. సాయంత్రం 6 గంటలకు నిడమనూరు నుంచి ఎర్రవెల్లికి బయల్దేరనున్నారు.

## అంతరాయం లేకుండా

# విద్యుత్ సరఫరా

- అధికారులను ఆదేశించిన సిఎం రేంవత్ రెడ్డి



**హైదరాబాద్, క్విక్ టుడే :** రాష్ట్రంలో ఎలాంటి అంతరాయం లేకు డా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను సీఎం రేవం త్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సచివాలయంలో వివిధ శాఖల కు సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహి ంచారు సీఎం రేవంత్ రెడ్డి. వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రిజర్వాయర్లలో సరిపడా నీరుందని, నిరంతర నీటి సరఫరాపై దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. తాగునీటి సమస్య రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఏప్రిల్, మే,జూన్ వరకు స్థానికంగా ఉన్న నీటి వనరులను ఉపయో గించుకోవాలని సూచించారు. బోర్ వెల్స్, బావులను తాగునీటి అవసరాలకు ఉపయోగించాలని ఆదేశించారు. నీటి వృథాపై ప్రజలకు అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. పరీక్ష లకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఇబ్బంది తలెత్తకుండా చూడా లన్నారు. తెలంగాణలో అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫ రా చేయాలని తాగునీటికి కొరత లేకుండా చర్యలు తీసుకోవా లని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను అప్ర మత్తం చేశారు. ఎండాకాలం కావటంతో రాష్ట్రంలో విద్యుత్తు డిమా ండ్ పెరిగిందని, అందుకు సరిపడే విద్యుత్తును అందించే ందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. డిమాండ్‌కు సరిప డేంత విద్యుత్తు అందుబాటులో ఉందని, కరెంటు పోయిందనే ఫిర్యాదు రాకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించాలని సూచించారు. గత ఏడాది కంటే రాష్ట్రంలో ఈ ఏడాది అత్యధికంగా విద్యుత్తును సరఫరా చేయటం కొత్త రికార్డును నమోదు చేసిందని అన్నారు

## మీ పాలనలో బీసీలకు

# ఒరగబెట్టిందేమి?

### - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పొన్నం సవాల్




**హైదరాబాద్, క్విక్ టుడే :** : భారాస పాలనలో బడుగు, బలహీన వర్గాలకు ఏం న్యాయం చేశారో కేటీఆర్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. శనివారం ఆయన మీడియా తో మాట్లాడుతూ.. అధికారం లో ఉండగా మీరే అన్ని ముఖ్యమైన పదవులు చేపట్టి.. ఇప్పుడు కల్లబొల్లి మాటలు చెబుతున్నారని విమర్శించారు. బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక కులగణన చేపట్టామ న్నారు. భారాస పాలనలో జరిగిన మోసాలన్నీ ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయ న్నారు. గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన మోసాలు అన్ని బయటకు రావడంతో ఆ పార్టీ నేతలు అయోమయంలో పడ్డారని ప్రభాకర్ అన్నారు.

## యువతకు ఉద్యోగావకాశాల కోసం

# పటిష్ఠ చర్యలు

- కాంగ్రెస్ రోజ్‌గార్ క్రాంతి తో పక్కా ప్రణాళిక
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, క్విక్ టుడే :** కాంగ్రెస్ పార్టీ 'రోజ్‌గార్ క్రాంతి తీసుకువస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శనివారం ప్రకటించారు. యువతకు ఉద్యోగావకాశాలు పెంచేందుకు పటిష్ఠమైన చర్యలు తీసుకుంటుందని, వారి ఆకాంక్షల సాఫల్యానికి, పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సాహానికి పార్టీ ఈ పథకం ద్వారా కృషి చేస్తుందని ఖర్గే హామీ ఇచ్చారు. కాంగ్రెస్ గ్యారంటీలతో యువత భవిష్యత్తు ఉజ్వలంగా మారు తుందని ఆయన చెప్పారు. పార్టీ అధికారంలోకి వచ్చిన పక్షం లో'యువ న్యాయ్' గ్యారంటీలను అమలు పరుస్తుందని ఖర్గే పునరుద్ఘాటించారు. 'కాంగ్రెస్ పార్టీ యువ న్యాయ్ గ్యారంటీ ద్వారా 'రోజ్‌గార్ క్రాంతి' తీసుకువస్తుంది. మన యువతకు ఉద్యోగావకాశాలు పెంపుదలకు, పరిశ్రమల స్థాపన దిశగా ప్రోత్సాహానికి, వారి కలలు, ఆకాంక్షల సాఫల్యానికి మేము పటిష్ఠమైన చర్యలు తీసుకుంటాం' అని ఖర్గే 'ఎక్స్'చ పోస్ట్‌లో హామీ ఇచ్చారు. 'యువ న్యాయ్' పథకం కింద పార్టీ ఇవ్వనున్న గ్యారంటీలను ఖర్గే వివరించారు. 'భారతీ భరోసా' గ్యారంటీ కింద తమ పార్టీ జాబ్ క్యాలెండర్ ప్రకారం 30 లక్షల కొత్త కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు కల్పిస్తుందని, 'పెహ్లీ నౌకీ పక్కీ'లో భాగంగా ఏడాదికి ఒక లక్ష రూపాయలు వంతున విద్యాధిక యువజనులు అందరికీ ఒక ఏడాది అప్రెంటిస్‌షిప్ హక్కు కల్పిస్తుందని ఖర్గే తెలియజేశారు.

## పార్టీ వీడుతున్న వారిపై

# అనర్హత

### స్పీకర్‌కు నోటీస్ ఇచ్చేందుకు బిఆర్ఎస్

**హైదరాబాద్, క్విక్ టుడే :** తమ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరాలని భావిస్తున్న,చేరిన వారిపై అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ భావిస్తోంది. ఇప్పటికే దానం నాగేందర్‌తో పాటు పలవురు కాంగ్రెస్‌లో చేరారు. కడియం శ్రీహరి కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్దం అయ్యారు. ఈ క్రమంలో చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ యోచిస్తోంది. అనర్హత వేటు వేయించే దిశగా బీఆర్ఎస్ ముందుకు సాగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ నుంచి పోటీ చేసి గెలిచారు. లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తన కూతురు కడియం కావ్యకు టిక్కెట్ కూడా ఇప్పించుకున్నారు. కానీ కొన్ని రోజులకే వారు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్‌కు పిటిషన్ ఇచ్చేందుకు అసెంబ్లీకి వచ్చారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో

# అధికారులపై చర్యలు

- ఇద్దరు అధికారులపై కొనసాగుతున్న విచారణ
- ఇద్దరినీ సస్పెండ్ చేసిన డిజిపి



**హైదరాబాద్, క్విక్ టుడే :** ఫోన్ ట్యాపింగ్ కేసులో అధికారులపై చర్యలకు ఉన్నతాధికారులు ఉపక్రమించారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ అయిన అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ రవి గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ప్రసుత్తం ఈ అధికారులు కస్టడి విచారణ ఎదుర్కొంటున్నారు. మరోవైపు బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే ఫోన్ టాపింగ్‌కు సంబంధించి కీలకమైన ఆధారాలను దర్యాప్తు బృందం సేకరించింది. శనివారం ఉదయం 8 గంటల నుంచి అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగారావులను న్యాయవాది సమక్షంలో పోలీసులు విచారిస్తున్నారు. ఇక ఫోన్ టాపింగ్ కేసులో వీరిద్దరు కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. అలాగే వీరిద్దరి ఫోన్‌లో వాట్సాప్ చాటింగ్‌ని సైతం ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. ఇక ఇదే కేసులో మరో ఇద్దరు సిఐలను సైతం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. రాధా కిషన్ రావు ఇచ్చిన సమాచారం మేరకే ఈ ఇద్దరిని దర్యాప్తు బృందం ప్రశ్నిస్తోంది.

# ఆశ్రమ నిర్మాణం లో వెలుగు చూసిన నిజాలు

- ప్రభుత్వ స్థలంలోనే శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఆశ్రమ నిర్మాణం
- ఆశ్రమానికి సొంత జాగాను దానం చేసినట్లు ప్రకటించుకుంటున్న ఓ బడా నేత
- రాజకీయ స్వలాభాల కోసం దిగజారతారా అంటూ స్థానికుల విమర్శలు



**చెన్నూరు, మార్చి 30, క్విక్ టుడే న్యూస్ :** పదేళ్లుగా వృద్దులకు అనాథ పిల్లలకు నిస్వార్థంగా సేవ చేస్తున్న శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఆశ్రమ నిర్మాణానికి నాలుగు రోజుల క్రితం భూమి పూజ నిర్వహించగా పట్టణానికి చెందిన మాజీ జడ్పీ వైస్ చైర్మన్ అట్టి ఆశ్రమ నిర్మాణానికి సొంత భూమిని దానం చేస్తున్నట్లు ప్రకటించడం స్థానికంగా విమర్శలకు దారి తీసింది శ్రీ సత్య సాయి ట్రస్ట్ పేరిట సేవే లక్ష్యంగా అనాథలకు వసతి కల్పిస్తూ అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్ఎంపీ సత్తయ్య కృషిని పదేళ్ల క్రితమే గుర్తించిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు చెన్నూరు శివారులోని సర్వే నెం 869లో గల ఐదు గుంటల ప్రభుత్వ స్థలాన్ని ఆశ్రమ నిర్మాణానికి ఇప్పించడమే కాకుండా ఎమ్మెల్యే నిధులతో బోరు కూడా వేయించినట్లు స్థానికులు చెబుతున్నారు నేడు కొందరు అధికార పార్టీ నేతలు వారి రాజకీయ స్వలాభాల కోసం సొంత స్థలాన్ని దానం చేసినట్లు ప్రకటించడం సబబు కాదని చేయని సేవలకు ఉత్తుత్తి ప్రకటనలు చేయడం సిగ్గుచేటని విమర్శలు గుప్పిస్తున్నారు వృద్దులకు అనాథలకు అండగా నిలిచి నిస్వార్థంగా సేవలంధించడమే కాక నేడు ఆశ్రమ నిర్మాణానికి సైతం కృషి చేస్తున్న ఆర్ఎంపీ సత్తయ్యను స్థానికులు అభినందిస్తున్నారు.

**ప్రభుత్వ స్థలాన్నే ఆశ్రమ నిర్మాణానికి కేటాయించారు**
**- సాధనబోయిన కృష్ణ మాజీ సర్పంచ్ చెన్నూరు**

చెన్నూరు పట్టణ సర్పంచ్ గా నేను భాద్యతలు చేపట్టిన కొద్దిరోజుల్లోనే అప్పటి టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ఆశ్రమ నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేయించి ఎమ్మెల్యే నిధులతో బోరు కూడా వేయించారు కానీ నేడు కొందరు అధికార పార్టీ నాయకులు వారి రాజకీయ



స్వలాభాల కోసం ఆశ్రమ నిర్మాణానికి సొంత భూమిని దానం చేసినట్లు ప్రకటించడం సమంజసం కాదు నిజమైన నాయకుడు చేసిన సేవను ప్రకటించుకోడు కానీ కొందరు దిగజారి చేయని సేవలకు ఉత్తుత్తి ప్రకటనలు చేయడం సిగ్గుచేటు.

**ఆశ్రమ నిర్మాణ పనులు పదేళ్ల క్రితమే మొదలైంది**
**- ఆర్ఎంపీ సత్తయ్య, శ్రీ సత్య సాయి ట్రస్ట్ వ్యవస్థాపకుడు**

ఆశ్రమ నిర్మాణానికి ఐదు గుంటల ప్రభుత్వ స్థలాన్ని పదేళ్ల క్రితం అప్పటి ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మంజూరు చేసి ఆశ్రమానికి తనవంతు సహాయం అందించారు. నాలుగు రోజుల క్రితం మళ్ళీ భూమి పూజ నిర్వహించాము కానీ మూల రాజిరెడ్డి తన సొంత భూమిని దానం చేయడం అవాస్తవం మేము ఎలాంటి పత్రికా ప్రకటనలు కూడా ఇవ్వలేదు కానీ కొందరు పాత్రికేయులు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సొంత భూమిని దానం చేసినట్లు వార్తలు రాసారు. ప్రభుత్వం కేటాయించిన స్థలం ఆశ్రమ నిర్మాణానికి సరిపోకపోగా కొందరు దాతలు మాత్రం ముందుకు వచ్చారు కాని వాళ్ళ పేర్లు గోప్యంగా ఉంచబడతాయి. ఆశ్రమ నిర్మాణానికి తమ వంతుగా సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదములు.

# సమాజంలో గౌరవప్రదంగా జీవించాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే న్యూస్ :** సమాజంలో ట్రాన్స్ జెండర్స్, సెక్స్ వర్కర్స్ గౌరవప్రదంగ జీవించాలని వారి హక్కులు, సంరక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాయని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. శనివారం కొత్తగూడెం గవర్నమెంట్ హాస్పిటల్ లోని సెక్యూర్ ఎన్జీవో కార్యాలయంలో జరిగిన మహిళల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జి. భానుమతి మాట్లాడుతూ.. మహిళల రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని వివిధ పరిస్థితిల కారణంగ సెక్స్ వర్కర్ గ మారిన మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగ ఉండాలని తెలిపారు,వారి పట్ల ఎవరు వీక్ష చూపరాదని అన్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్ కు ఉన్న సమస్యలను న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం తదనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ట్రాంజెండర్స్ ,సెక్స్ వర్కర్స్ కు ఉచిత బియ్య%శీ% ను శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సమక్షంలో పంపిణీ చేశారు. పంపిణీ అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతినెల ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్ కు ఉచిత బియ్యాన్ని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతినెల పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సెక్యూర్ ఎన్జీవో ప్రాజెక్ట్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, అసిస్టెంట్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి, సీనియర్ న్యాయవాది మెందు రాజమల్లు, సెక్యూరిఎన్జీవో రాజేంద్రప్రసాద్, సఖి అడ్మిన్ సుభ శ్రీ, పి ఎల్ వి రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంపీగా గోమాస శ్రీనివాస్ ను గెలిపించాలి



**చెన్నూరు, మార్చి 30, క్విక్ టుడే న్యూస్ :**
చెన్నూర్ పట్టణం లోని కొత్త బస్టాండ్ ఏరియాలో భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచారాన్ని శనివారం ఉదయం ప్రారభించింది. ఈ సారి 400 ఎంపీ సీట్లతో నరేంద్ర మోడీనీ ప్రధానమంత్రి గా పెద్దపల్లి ఎంపీ గా బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ నూ భారిమెజార్టీతో గెల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వెంకటేశ్వర్ గౌడ్ రాపర్తి వెంకన్న కొండపాక చారి వంశీ సంజయ్ లక్ష్మి నారాయణ రెడ్డి మల్లారెడ్డి రమేష్ సంజయ్ శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథ శరణాలయంను సజావుగా నడపండి

**- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే న్యూస్ :**
కొత్తగూడెం బూడిద గడ్డ లో ఉన్న శ్రీ స్నేహలత సంధ్యలత పిల్లల ఆశ్రమాన్ని శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి పిల్లలకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వహకుడు కొమరయ్య ను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వలన తల్లిదండ్రులను కోల్పోయి మరియు పిల్లల సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన పిల్లలకు సంరక్షణ, విద్య, ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. న్యాయమూర్తి అనాథ శరణాలయం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అనాథ శరణాలయంను సజావుగా నిర్వహించాలని అన్నారు. అనంతరం పిల్లలకు అరటి పండ్లు, బిస్కెట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, అసిస్టెంట్ కౌన్సిల్ జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి, న్యాయవాది మెందు రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను చంపి ఆత్మహత్యచేసుకున్న రవి

**హైదరాబాద్,మార్చి30:** కుమారుల్ని చంపి, ఆత్మహత్య చేసుకున్న తండ్రి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్‌లో వ్యాపారి రవి మృతి కేసులో ప్రధాన నిందితుడ్ని మోకిల పోలీసులు విజయనగరంలో అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నగర శివారు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మోకిలలో కమిషన్ కోసం వ్యక్తులను చేర్చి, చివరికి మోసపోయానని గ్రహించి రవి ఆత్మహత్య చేసుకోవడం తెలిసిందే. రంగారెడ్డి జిల్లాకు చెందిన వ్యాపారి రవి, అతడి కుమారుల మృతి కేసులో ప్రధాన నిందితుడు, జీఎస్ఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తిరుపతిరావును పోలీసులు అరెస్ట్ చేశారు. జీఎస్ఎస్ ఫౌండేషన్ నుంచి తిరుపతిరావు ఆన్ లైన్ వేదికగా మనీ సర్క్యులేషన్ స్కీమ్ ప్రారంభించాడు. రూ. 600 కట్టి స్కీమ్ లో చేరడంతో పాటు, మరో ఇద్దరిని చేర్చితే 10 శాతం కమిషన్ ఇస్తానని తిరుపతిరావు అందర్నీ నమ్మించాడు. మొదట రవి ఈ స్కీమ్ లో చేరాడు. ఆపై తనకు తెలిసిని చాలా మందిని ఈ స్కీమ్‌లో రవి చేర్పించాడు. చుట్టుపక్కల గ్రామాల నుంచి కొందర్ని ఈ స్కీమ్ లో చేర్పించాడు. వారి వద్ద నుంచి రవి సేకరించిన నగదు రూ.12 లక్షలను తిరుపతిరావుకు ట్రాన్స్ ఫర్ చేశాడు. మొదట్లో ఆఫర్ డబ్బులు ఇచ్చిన తిరుపతిరావు, ఆపై భారీగా వసూళ్లు రావడంతో రవికి కమిషన్ డబ్బులు ఇవ్వడం నిలిపివేశాడు. తన వద్ద ఉన్న కొంత నగదుతో కొంతకాలం పాటు రవి.. తాను చేర్పించిన వారికి కమిషన్ నగదుగా ఇచ్చాడు. కానీ అసలు మొత్తం తిరిగి చెల్లించకపోవడంతో అంతా రవిని ప్రశ్నించారు.



# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన రాచకొండ సీపీ

**హైదరాబాద్, క్విక్ టుడే :** రాచకొండ పోలీసు కమిషనరేట్ లో పనిచేసి ఈ రోజు సాధారణ పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులు రవి కుమార్, అడిషనల్ డిసిపి ట్రాఫిక్ కె.మోహన్ రెడ్డి, ఎస్సై, సీసీఆర్బీ యం. శ్రీరామ్ రెడ్డి, ఉమెన్ పోలీస్ స్టేషన్, ఉప్పల్, శ్రీ డి. యాదయ్య, ఏఆర్ ఎస్సై, అంబర్ పేట, మరియు స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన జి. రుపెందర్ రెడ్డి, ఏఎస్సై నాచారం, డి. లక్ష్మా రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, అంబర్ పేట లను రాచకొండ సిపి కార్యాలయంలో రాచకొండ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి, ఐపిఎస్., గారు సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ.. ఉద్యోగ నిర్వహణలో సుదీర్ఘ కాలంగా అంకిత భావంతో పనిచేసి పదవీ విరమణ చేస్తున్న అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని సూచించారు. సమాజసేవలో పాలు పంచుకోవాలన్నారు. రిటైర్ మెంట్ డబ్బును భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని డబ్బులను ఆచితూచి ఖర్చు చేయాలన్నారు. ఈ సందర్భంగా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ బెనిఫిట్ ఫండ్ క్రింద 30,000/- రూ మరియు సొసైటీ పొదుపు మొత్తాన్ని చెక్కులను సీపీగారు వారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీతో పాటు సీఏఓ అకౌంట్స్ సుగుణ, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్ భద్రా రెడ్డి, ప్రసాద్ బాబు, రంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మనషులంతా సోదర భావంతో ఉండాలి

**తుర్కపల్లి ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**యాదాద్రి భువనగిరి, క్విక్ టుడే :**
పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం రోజు తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారం. మనషులంతా సోదర భావంతో ఉండాలని, అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని అన్నారు.



# కొండెక్కిన నిమ్మ ధరలు..
# నెల రోజుల్లో 350 శాతం అధికం

**హైదరాబాద్ :** వేసవి ఎండలు రోజు రోజుకూ మండిపోతుండటంతో తాపాన్ని తగ్గించుకునేందుకు జనం వివిధ రకాల పానీయాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో మార్కెట్లో నిమ్మకాయల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. గతంలో రూ.20కి లభ్యమైన అరడజను పెద్దసైజు నిమ్మకాయలు.. ఇప్పుడు రూ.40 వరకు పలుకుతున్నాయి. విడిగా అయితే ఒక్కో నిమ్మకాయను రూ.10, చిన్న సైజుదైతే రూ.5 చొప్పున వ్యాపారులు విక్రయిస్తున్నారు. ఈ ధరలను చూసి సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. నిమ్మకాయల ఉత్పత్తి తగ్గడం, డిమాండ్ పెరగడం ఇందుకు కారణం. నిమ్మసాగు అధికంగా జరిగే కర్ణాటకలో ఈ ఏడాది ఉత్పత్తి దాదాపు 40 శాతం తగ్గింది. దీంతో ఆ రాష్ట్రంలో హెూల్‌సేల్, రిటైల్ మార్కెట్లలో ధరలు భారీగా పెరిగాయి.నెల రోజుల క్రితం హెూల్‌సేల్ మార్కెట్‌లో రూ.2 వేలు పలికిన 1,000 పెద్దసైజు నిమ్మకాయలకు ఇప్పుడు ఏకంగా రూ.7 వేలకుపైగా చెల్లించాల్సి వస్తున్నది. అంటే ఈ నెల రోజుల్లోనే నిమ్మకాయల ధరలు 350 శాతం పెరిగినట్టు స్పష్టమవుతున్నది. దేశంలో నిమ్మసాగు ఎక్కువగా ఏపీ, కర్ణాటక, తెలంగాణలో జరుగుతుంది. ఏటా ఏపీలో దాదాపు 7, కర్ణాటకలో 3, తెలంగాణలో 1.5 లక్షల టన్నుల దిగుబడి వచ్చేది. రైతుల నుంచి వీటిని కొనుగోలు చేసిన వ్యాపారులు స్థానికంగా అమ్మడంతోపాటు సూరత్, అహ్మదాబాద్, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై మీదుగా విదేశాలకు ఎగుమతి చేసేవారు. కానీ, ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల నిమ్మ దిగుబడి భారీగా తగ్గినట్టు అధికారులు చెప్తున్నారు.




# కాచిన నూనెలతో మెదడుకు ముప్పు..
# క్యాన్సర్, కాలేయ వ్యాధులకు దారితీసే ప్రమాదం

**హైదరాబాద్ :** కాచిన నూనెలతో మళ్లీ వంటలకు వినియోగిస్తే మెదడుకు ముప్పు తప్పదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాలేయ, క్యాన్సర్‌తోపాటు ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు దారితీసే అవకాశమున్నదని స్పష్టం చేశారు. ఇటీవల నిర్వహించిన ఏఎస్ఎఫ్‌బీఏఎంబీ (అమెరికన్ సొసైటీ ఫర్ బయో కెమిస్ట్రీ అండ్ మాలిక్యులర్ బయాలజీ) వార్షిక సమావేశంలో ఈ అధ్యయానికి సంబంధించిన నివేదికను వెల్లడించారు.

ఈ పరిశోధనల్లో నూనెకు, మెదడు ఆరోగ్యానికి మధ్య ఉన్న సమస్యల గురించి వెల్లడైంది. ఎలుకలపై పరిశోధనలు నిర్వహించినట్టు వారు తమ నివేదికలో వెల్లడించారు. కొన్ని ఎలుకలకు సాధారణ ఆహారం ఇవ్వగా, మరికొన్నింటికి కాచిన నూనెతో చేసిన ఆహారం ఇచ్చారు. ఈ రెండింటినీ పోల్చి చూస్తే.. కాచిన నూనెతో చేసిన ఆహారం తిన్న ఎలుకల్లో మెదడు అనారోగ్య ముప్పును ఎదుర్కొన్నాయని పరిశోధకులు తెలిపారు. కాచిన నూనెతో చేసిన వంటల వినియోగంతో శారీరక సమతుల్యత దెబ్బ తింటుందని గుర్తించారు.కీలకమైన జీర్ణ వ్యవస్థ, కాలేయాన్ని దెబ్బతీస్తుందని తేలింది. ఈ నూనె కారణంగా క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని పలువురు ఆరోగ్య నిపుణులూ హెచ్చరిస్తున్నారు.

ఇది ఫ్రీ రాడికల్స్ ముప్పు పెంచుతుందని, దీనివల్ల దేహంలో వాపు ఏర్పడి ఎన్నో అనారోగ్య సమస్యలకు కారణమవుతుందని పేర్కొంటున్నారు. ఇప్పుడు తాజా పరిశోధన కూడా వాటిని నిరూపిస్తున్నదని పరిశోధకులు వెల్లడించారు. పదే పదే వేడిచేసిన నూనెలతో చేసిన వంటలతో



మనిషి శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలూ పెరగుతాయని, దీర్ఘకాలిక రోగాలు వేధిస్తాయని పరిశోధకులు చెప్తున్నారు. ఈ ప్రమాదాలను తగ్గించుకోవడానికి.. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ప్రోబయోటిక్స్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని వారు పేర్కొంటున్నారు.

## నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు..
### మళ్లీ యూనివర్సిటీలకు 40ం వయస్కులు



న్యూఢిల్లీ, మార్చి 29: కృత్రిమ మేధ రాకతో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. అందుకు తగ్గట్టుగా నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు తమ దేశ ప్రజలను సింగపూర్ మళ్లీ యూనివర్సిటీల బాట పట్టిస్తున్నది. ఇందుకోసం పూర్తికాల డిప్లొమా కోర్సును రూపొందించింది. 40 ఏండ్ల పైబడిన వారు ఈ కోర్సులు చదవడానికి 90 శాతం ఫీజు రాయితీ కూడా అందిస్తున్నది.

ప్రస్తుతం 40 ఏండ్ల పైబడిన ఉద్యోగులు తాము 20 ఏండ్ల క్రితం చదువుకున్న చదువులకు, ఇప్పటి చదువులకు ఎంతో మార్పు ఉంటుందని ఆ దేశ పార్లమెంట్ ఎంపీ టాన్ ఊ మెంగ్ తెలిపారు. 'అనుభవజ్ఞులైన ఉద్యోగులు తమ జీవితానుభవాలను. జీవన నైపుణ్యాలను తరగతి గదిలోకి తీసుకొస్తారు. అలాగే యువ విద్యార్థులతో కలిసి వారు కొత్త నైపుణ్యాలు నేర్చుకొంటారు' అని మెంగ్ అభిప్రాయపడ్డారు.

## అరేబియా సముద్రంలో ఇరాన్ చేపల బోటు హైజాక్..
### 23 మంది పాకిస్థానీలను రక్షించిన ఇండియన్ నేవీ



**న్యూఢిల్లీ:** అరేబియా సముద్రంలో హైజాక్ అయిన ఇరాన్ చేపల బోటును, అందులో ఉన్న సిబ్బందిని ఇండియన్ నేవీ రక్షించింది. సుమారు 12 గంటలపాటు సాగిన ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు చెందిన 23 మంది సిబ్బందిని రక్షించినట్లు అధికారులు వెల్లడించారు. సముద్రాల్లో యాంటీ పైరసీలో భాగంగా ఈ ప్రత్యేక ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు. గల్ఫ్ ఏడెన్‌కు సమీపంలో ఉన్న సోకోత్రా ద్వీపసమూహానికి 90 నాటికల్ మైళ్ల దూరంలో ఇరాన్‌కు చెందిన చేపల బోటు గురువారం హైజాక్‌కు గురైందని, తొమ్మిది మంది సముద్ర పైరేట్స్ పడవను తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు సమాచారం అందిందని శుక్రవారం రాత్రి భారత నేవీ ప్రకటించింది. ఆ బోటును, సిబ్బందిని రక్షించేందుకు ప్రత్యేక ఆపరేషన్ చేపడుతున్నట్లు వెల్లడించింది.

# దానం నాగేందర్‌కు 'హ్యాండ్'?..
# సికింద్రాబాద్ టికెట్‌పై కాంగ్రెస్

**హైదరాబాద్ :** ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండానే కాంగ్రెస్ నుంచి సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా ఖరారైన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు హ్యాండ్ ఇచ్చే అవకాశం ఉన్నట్టు ఆ పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతున్నది. తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే గానీ ఎంపీగా పోటీ చేయొద్దని అధిష్ఠానం మెలిక పెట్టినట్టు ప్రచారం జరుగుతున్నది. కానీ వాస్తవానికి అది కారణమే కాదని, కాంగ్రెస్ తాజాగా నిర్వహించిన ఫ్లాష్ సర్వేలో దానం నాగేందర్ అభ్యర్థిత్వానికి కంటే మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌కే ఓటర్లు అనుకూలంగా ఉన్నట్టు తేలిందని ఆయా వర్గాల సమాచారం. ఈ విషయాన్ని అధిష్ఠాన పెద్దలు బయటికి చెప్పకుండా, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తేనే ఎంపీగా పోటీ చేయాలని దానం నాగేందర్‌కు కండీషన్ పెట్టినట్టు తెలిసింది. ఎంపీగా పోటీ చేసి గెలిచాక తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడానికి కాంగ్రెస్ పెద్ద లు అంగీకరించాకే పార్టీ కండువా కప్పుకున్నానని, ఇప్పుడేమో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని షరతు పెట్టడమేంటని దానం నాగేందర్ మొండికేస్తున్నట్టు సమాచారం. ఇదే కారణంతో సికింద్రాబాద్‌కు అభ్యర్థిని మారుస్తారనే ప్రచారం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.





శ్రీహరి, కావ్యకు ఆహ్వానంఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని తమ పార్టీలో చేరాలని కాంగ్రెస్ పార్టీ నేతల బృందం ఆహ్వానించింది. ఆ బృందం ఆయన ఇంటికి స్వయంగా వెళ్లి ఆయనను కలిసింది. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ కార్యదర్శులతోపాటు పీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లు రవి శుక్రవారం కడియం శ్రీహరి ఇంటికి వెళ్లి చర్చలు జరిపారు. బీఆర్ఎస్ నుంచి వరంగల్ ఎంపీ అభ్యర్థిగా పోటీకి నిరాకరించిన కడియం శ్రీహరి కుతూరు కావ్య కూడా అక్కడే ఉన్నారు. ఈ నేపథ్యంలో తండ్రి, కూతురిలో ఎవరైనా ఒకరు కాంగ్రెస్ నుంచి బరిలోకి దిగాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఏఐసీసీ తరఫున కడియం శ్రీహరి, కావ్యను తమ పార్టీలో చేరాల్సిందిగా కోరినట్టు దీపాదాస్ మున్షీ అనంతరం మీడియాకు వెల్లడించారు. తన అనుచరులతో చర్చించి రెండు రోజుల్లో తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని ఈ సందర్భంగా కడియం శ్రీహరి తెలిపారు.దానంపై అనర్హత వేటు వేయాలిహైకోర్టులో పిటిషన్ దాఖలు

హైదరాబాద్, మార్చి 29, (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై హైకోర్టులో పిటిషన్ దాఖలైం ది. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుం డా అధికార పార్టీలో చేరిన ఆయనపై అనర్హత వేటు వేయాలని కోరుతూ ఆ నియోజకవర్గ ఓటరు బీ రాజు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి ఇటీవల విచారణ జరిపారు. బీఆర్ఎస్ తరఫున ఎన్నికైన దానం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా కాంగ్రెస్‌లోకి చేరి వాదించారు.

## ఏప్రిల్ 1న జేఈఈ మెయిన్ సెషన్-2 అడ్మిట్ కార్డులు!



**న్యూఢిల్లీ:** జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులు మరో రెండు రోజుల్లో విడుదల కానున్నాయి. ఏప్రిల్ 1న అడ్మిట్ కార్డులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేయనున్నట్లు తెలుస్తున్నది. జేఈఈ మెయిన్ సెషన్-2 పరీక్షలు వచ్చే నెల 4 నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 15 వరకు రోజూ రెండు సెషన్లలో దేశవ్యాప్తంగా 319 పట్టణాల్లో ఎగ్జామ్‌ను నిర్వహిస్తారు. భారత్ అవతల 22 పట్టణాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఏప్రిల్ 4, 5, 6, 8, 9 తేదీల్లో పేపర్-1 (బీఈ లేదా బీటెక్) పరీక్షను, పేపర్-2 ఏ (బీఆర్క్), పేపర్-2బీ (బీఆర్క్, బీప్లానింగ్) పరీక్షను ఏప్రిల్ 12న నిర్వహిస్తారు. అదే నెల 25న ఫలితాలు వెలువడనున్నాయి. కాగా,

జేఈఈ మెయిన్ సెషన్-1 గత జన వరిలో ముగిసిన విషయం తెలిసిందే. మొదటి విడుతలో 23 మంది విద్యార్థులు 100 పర్స ంటైల్ మార్కులు సాధించారు. వారిలో అత్యధికంగా తెలంగాణ నుంచి ఏడుగురు ఉన్నారు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌కు చెందిన ముగ్గురు చొప్పున 100 పర్సంటైల్ స్కోర్ చేశారు.

## ట్రంకు పెట్టెల్లో కోర్టుకు డాక్యుమెంట్ల తరలింపు.. న్యూస్‌క్లిక్ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలు



**న్యూఢిల్లీ:** న్యూస్ పోర్టల్ న్యూస్‌క్లిక్ పై ఇవాళ ఢిల్లీ పోలీసులు పాటియాలా హౌజ్ కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. రెండు ట్రంకు పెట్టెల్లో ఆ ఛార్జ్‌షీట్ డాక్యుమెంట్లను కోర్టుకు తీసుకువచ్చారు. సుమారు 8 వేల పేజీల ఛార్జ్‌షీట్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆ వెబ్‌సైట్‌కు చెందిన ఎడిటర్లు, వ్యవస్థాపకులు, ఉద్యోగుల పేర్లను ఆ ఛార్జ్‌షీట్‌లో నమోదు చేశారు. అమెరికా వ్యాపారవేత్త నివెల్లి రాయ్ సింఘం పేరును కూడా ఆ ఛార్జ్‌షీట్‌లో జోడించినట్లు తెలుస్తోంది. చైనాకు అనుకూల ప్రచారం నిర్వహించేందుకు న్యూస్‌క్లిక్ సైట్‌కు నిధులు వచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉగ్రవాద చట్టం యూఏపీఏ కింద ఆ సైట్‌పై కేసు బుక్ చేశారు. చైనా సంస్థల నుంచి సుమారు 80 కోట్లను న్యూస్‌క్లిక్ పోర్టల్ వసూల్ చేసినట్లు తెలుస్తోంది.

## రూ. 75 వేల విలువ చేసే హ్యాష్ ఆయిల్ సీజ్.. నిందితుడు అరెస్ట్



**మేడ్చల్ మల్కాజ్‌గిరి :** దుండిగల్ పోలీసు స్టేషన్ పరిధిలో హ్యాష్ ఆయిల్ విక్రయిస్తున్న ఓ యువకుడిని బాలానగర్ ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ యువకుడి వద్ద రూ. 75,200 విలువ చేసే 94 గ్రాముల హ్యాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆయిల్‌ను హిమాచల్‌ప్రదేశ్ నుంచి తీసుకొచ్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఒక్కో గ్రామును రూ. 8 వేలకు కాలేజీ విద్యార్థులకు విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.నిందితుడు కనగల ఉదయ్ కుమార్(29) వృత్తి రీత్యా డాగ్ బ్రీడర్ అని తేలింది. దుండిగల్ పరిధిలోని మల్లంపేట్ ఎస్సార్కే హెూమ్స్‌లోని విల్లా నెంబర్ 12లో నివాసముంటున్నట్లు పేర్కొన్నారు. ఉదయ్ నుంచి డిజిటల్ వెయిటింగ్ మెషీన్, రూ. 11 వేల నగదు, మొబైల్ ఫోన్‌ను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## బీఎస్పీ ఎమ్మెల్యే హత్య కేసులో ఆరుగురికి జీవితకాల జైలుశిక్ష



**న్యూఢిల్లీ:** బీఎస్పీ ఎమ్మెల్యే రాజు పాల్ 2005లో హత్యకు గురయ్యాడు. ఆ కేసులో శుక్రవారం ప్రత్యేక సీబీఐ కోర్టు తీరును వెలువరించింది. ఆ కేసులో ఏడుమందిని దోషులుగా ప్రకటించింది. అయితే ఆరుగురికి జీవిత ఖైదు శిక ను విధించారు. గత ఏడాది మర్డర్‌కు గురైన గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్ కూడా ఈ కేసులో ప్రధాన నిందితుడు. ప్రత్యేక సీబీఐ జడ్జి కవితా మిశ్రా తీర్పును ఇచ్చారు. రంజీత్ పాల్, అబిద్, ఫర్హాన్ అహ్మద్, ఇస్రార్ అహ్మద్, జావెద్, గుల్‌హసన్, అబ్దుల్ కావి ఈ కేసులో నిందితులు. ఇస్రార్ అహ్మద్‌కు జీవిత కాల శిక్షను విధించలేదు. ఆరుగురికి జీవిత కాల శిక్షతో పాటు 11.65 లక్షల జరిమానా కూడా విధించారు. ప్రయాగ్‌రాజ్ ఎమ్మెల్యే రాజూ పాల్‌తో పాటు అతని అనుచరులు దేవి దిన్ పాల్, సందీప్ యాదవ్‌లను 2005, జనవరి 25వ తేదీన హత్య చేశారు. 2004 ఉప ఎన్నికల్లో అతిక్ అహ్మద్ సోదరుడు అష్రఫ్‌ను ప్రయాగ్‌రాజ్ వెస్ట్ సీటులో రాజ్ పాల్ ఓడించారు. ఆ కక్షతో బీఎస్పీ ఎమ్మెల్యేపై అప్పట్లో అటాక్ జరిగింది. అష్రఫ్ అహ్మద్‌కు చెందిన 9 మంది గ్యాంగ్.. పాల్ వాహనాన్ని అడ్డుకుని తుపాకులతో కాల్చి చంపారు.

## పీవీ నరసింహారావుకు భారతరత్న.. అవార్డు అందుకున్న కుమారుడు ప్రభాకర్ రావు



**న్యూఢిల్లీ :** ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారతరత్న అవార్డుల ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. పీవీ నరసింహారావు తరఫున ఆయన కుమారుడు ప్రభాకర్ రావు.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. చౌదరి చరణ్ సింగ్, కర్పూరీ ఠాకూర్, స్వామినాథన్ కుటుంబ సభ్యులు కూడా భారతరత్న అవార్డు అందుకున్నారు. చరణ్‌సింగ్ తరఫున ఆయన మనువడు జయంత్ సింగ్, స్వామినాథన్ తరఫున ఆయన కుమార్తె నిత్యా రావు, కర్పూరీ ఠాకూర్ తరఫున ఆయన కుమారుడు రామ్‌నాథ్ ఠాకూర్ భారతరత్న అందుకున్నారు. రేపు రాష్ట్రపతి, ప్రధాని మోదీ ఎల్‌కే అద్వానీ ఇంటికి వెళ్లి భారతరత్న అవార్డు ప్రదానం చేయనున్నారు.పలు రంగాల్లో విశేష కృషి చేసిన ఐదుగురికి ఇటీవలే కేంద్రం భారతరత్న అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరి చరణ్ సింగ్, బీజేపీ సీనియర్ నాయకులు ఎల్‌కే అద్వానీ, బీహార్ మాసీ సీఎం కర్పూరీ ఠాకూర్, హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్‌కు భారతరత్న ప్రకటించారు.

# కూలిన నిర్మాణంలో ఉన్న వంతెన..
# యూపీలో ఘటన



**లక్నో:** నిర్మాణంలో ఉన్న వంతెనలో కొంత భాగం కూలిపోయింది. వంతెనపై నిర్మిస్తున్న రెండు బీములు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గఙ్రౌలా గ్రామం నుంచి అమ్రో హాలోని విరంపూర్ గ్రామం వరకు రూ.83 కోట్ల వ్యయంతో గంగా నదిపై బ్రిడ్జి నిర్మిస్తున్నారు. పబ్లిక్ వర్క్ డిపార్ట్‌మెంట్ (పీడబ్ల్యూడీ), సేతు నిగమ్ పర్యవేక్షణలో వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

కాగా, శుక్రవారం అర్ధరాత్రి వేళ వంతెనకు చెందిన రెండు బీములు కూలిపోయాయి. అయితే భారీ గాలితో కూడిన వర్షం వల్ల ఈ సంఘటన జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదని, ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని చెప్పారు.

మరోవైపు నాణ్యత లేని నిర్మాణ సామగ్రిని వినియోగించడం వల్ల ఈ వంతెనకు చెందిన రెండు బీములు కూలినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే అధికారులు వీటిని ఖండించారు.

## వారాంతపు సెలవుల కారణంగా
# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ



**అమరావతి :** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో వారాంతపు సెలవుల కారణంగా తిరుమల భక్తుల రద్దీ పెరిగింది. శుక్రవారం గుడ్‌ఫ్రైడేతో పాటు శనివారం మినహా ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కొండపై ఉన్న కంపార్టుమెంట్లన్నీ నిండిపోయాయి. సేవాసదన్ వరకు భక్తులు క్యూలైన్లో నిలబడ్డారు.టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు . నిన్న స్వామివారిని 60,958 మంది భక్తులు దర్శించుకోగా 31, 245 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 3.41 కోట్లు వచ్చిందని తెలిపారు.

# ఒడిశాలో అధికార బీజేడీకి షాక్..
## రాజీనామా చేసిన సిట్టింగ్ ఎంపీ



**ఒడిశా:** ఒడిశా రాష్ట్రంలో అధికార బీజేడీకి గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన సిట్టింగ్ ఎంపీ, సీనియర్ నేత అనుభవ్ మొహంతి బీజేడీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను ఒడిశా ముఖ్యమంత్రి, బీజేడీ అధ్యక్షుడు నవీన్ పట్నాయక్‌కు పంపించారు.ఇన్నేళ్లుగా తనకు ప్రజాసేవ చేసుకునే అవకాశం కల్పించినందుకు నవీన్ పట్నాయక్‌కు, బీజేడీకి మొహంతి కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తిగత కారణాలతోనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. తనకు అత్యంత సన్నిహితంగా ఉండే వ్యక్తులు ఇటీవల మరణించడంతో సరిగా పనిచేయలేకపోతున్నానని తెలిపారు.అందుకే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని వివరించారు. రాజకీయాలకు దూరంగా ఉంటానని పేర్కొన్నారు. తాను రాజకీయాలకు దూరంగా ఉన్నా, నా నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ సేవ చేసుకుంటానని తెలిపారు. ప్రస్తుతం అనుభవ్ మొహంతి కేంద్రపార నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# నల్లమద్ది చెట్టు నుంచి
# ఉప్పొంగిన నీళ్లు.. వీడియో



**హైదరాబాద్ :** జలధార ధరణి నుంచే కాదు.. చెట్ల నుంచి కూడా ఉప్పొంగుతోంది. చెట్ల నుంచి నీళ్లు ఉప్పొంగడం ఏంటని మీకు అనుమానం రావొచ్చు. కానీ ఇది నిజం. అభయారణ్యాల్లో ఉండే నల్లమద్ది చెట్టు నుంచి జలధార ఉప్పొంగింది. చెట్టు నుంచి ఉబికి వచ్చిన నీళ్లను చూసి అటవీశాఖ అధికారులు ఆశ్చర్యపోయారు.వివరాల్లోకి వెళ్తే.. పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని పాపికొండల్లోని కింటుకూరు అటవీ ప్రాంతంలో ఓ నల్లమద్ది చెట్టు నుంచి జలధార ఉప్పొంగుతున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు చేరవేశారు. దీంతో ఉన్నతాధికారుల సమక్షంలో నల్లమద్ది చెట్టుకు గొడ్డలితో రంధ్రం చేయగా, నీళ్లు ఉబికివచ్చాయి. ఈ దృశ్యాన్ని అధికారులు తమ కెమెరాల్లో బంధించారు. ఇక ఈ నల్లమద్ది వృక్షం నుంచి సుమారు 20 లీటర్ల వరకు నీళ్లు వస్తాయని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# ప్రశాంతంగా ముగిసిన
# ముఖ్తార్ అన్సారీ అంత్యక్రియలు




**హైదరాబాద్ :**గ్యాంగ్‌స్టర్ నుంచి పొలిటీషియన్‌గా మారి, ఏకంగా ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసి, గురువారం రాత్రి గుండెపోటుతో మరణించిన ముఖ్తార్ అన్సారీ అంత్యక్రియలు ప్రశాంతంగా ముగిశాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఘాజీపూర్ జిల్లా మొహమ్మదాబాద్ పట్టణంలోని కాళీబాగ్ శ్మశాన వాటికలో ఆయన సోదరుడు అఫ్జల్ అన్సారీ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు.

# కేకే, కడియం.. ఊసరవెల్లి, పాము లాంటోళ్లు..
# ఎర్రోళ్ల శ్రీనివాస్ తీవ్ర విమర్శలు


**హైదరాబాద్ :** కే కేశవరావు, కడియం శ్రీహరి.. ఊసరవెల్లి, పాము లాంటోళ్లు అని బీఆర్‌ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ తీవ్ర విమర్శలు చేశారు. ఊసరవెల్లి ప్రమాదంలో ఉన్నప్పుడు మాత్రమే రంగులు మారుస్తదట. పాము గడ్డ సమయంలోనే తనను ఎవరైనా కొట్టి చంపుతారని అనుకున్నప్పుడు అది పడగ విప్పి కాటేస్తదట. కేకే, కడియం ఈ రెండింటి కంటే ప్రమాదకరం అని ఎర్రోళ్ల శ్రీనివాస్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఎర్రోళ్ల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు.కుర వృద్ధులైన కేకే, కడియం శ్రీహరి బీఆర్‌ఎస్ పార్టీలో అనేక పదవులు అనుభవించి, అవకాశాలు పొంది ఇవాళ పార్టీ మారుతుంటే సిగ్గు అనిపిస్తుంది. ఎందుకంటే రాజకీయాల్లో వెంటిలేటర్ మీద ఉన్న వీళ్లకు కేసీఆర్ ఆక్సిజన్ ఇచ్చి బతికించుండు. కాంగ్రెస్, టీడీపీలో ఉన్న ఈ లీడర్లకు ఏముండే. కడియం శ్రీహరిని 2014లో వరంగల్ ఎంపీని చేశాం. 2016లో ఎమ్మెల్సీని చేసి డిప్యూటీ సీఎం ఇచ్చాం. అదే విధంగా 2021లో ఎమ్మెల్సీ రెన్యువల్ చేశాం. 2023లో ఎమ్మెల్యేను చేశాం. అది కూడా ఎమ్మెల్సీ పదవి కాలం నాలుగేండ్లు ఉన్నప్పటికీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గెలిపించారు



కేసీఆర్. సిట్టింగ్ ఎమ్మెల్యేను వదిలేసి కడియం శ్రీహరికి కేసీఆర్ అవకాశం ఇచ్చారు. నా బిడ్డకు(కడియం కావ్య) టికెట్ కావాలంటే వరంగల్ ఎంపీ టికెట్ ప్రకటించారు కేసీఆర్. ఇవాళ గమ్మత్తు ఏంటంటే.. రాజకీయాలకు విలువలు ఉన్నాయా..? అనిపిస్తుంది. మార్చి 27న కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు కడియం కావ్య. 28న సాయంత్రం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఉత్తరం రాశారు అని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.కడియం కావ్యకు ఎంపీ టికెట్ ఇవ్వడంతో ఆ ముగ్గురిని కోల్పోయాం..కడియం శ్రీహరి తన 50 ఏండ్ల రాజకీయ సీనియారిటిని ఈ చిల్లర రాజకీయం కోసం వాడుకున్నారని అనిపిస్తుంది. కడియం కావ్యకు ఎంపీ టికెట్ ఇవ్వడంతో.. రాజయ్య, ఆరూరి రమేశ్, పసునూరి దయాకర్ పార్టీకి దూరమయ్యారు. కడియం వల్ల ముగ్గురి వ్యక్తులను కోల్పోయాం. అయినా ఇవాళ పార్టీని డ్యామేజ్ చేశారు. కేసీఆర్‌ను పూర్తిగా మోసం చేశారు. ఇది విలువల్లేని రాజకీయం. ఒక పక్కా ప్రణాళిక ప్రకారం కడియం పార్టీ మారారు. ఇది బ్లాక్ మెయిల్ రాజకీయం. వీళ్లను పవర్ బ్రోకర్లు అనాలా..? రియల్ బ్రోకర్లు అనాలా..?
అర్థం కావడం లేదు. తెలంగాణ ఉద్యమం నుంచి ఎదిగి వచ్చిన నాయకులం మేం. తెలంగాణ కోసం వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి, ప్రజా సేవ కోసం పాటుపడాలని కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తు న్నాం. మీలాంటి వాళ్ల కోసం ఎన్నో త్యాగాలు చేశాం. మేం త్యా గాలు చేసి మీకు పదవులు అప్పజెప్తే.. మీరేమో భోగాలు అను భవించి ఇప్పుడు పార్టీని తిడుతున్నారు. ఇది సరికాదు. ఇవాళ మీ వల్ల వరంగల్ జిల్లాలో ఎంతో నష్టం జరిగిందని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ఎవరు ఎటు వెళ్లిన బీఆర్‌ఎస్‌కి నష్టం లేదు
## : మాజీ స్పీకర్ పోచారం

**హైదరాబాద్ :** ఎవరు వెళ్లిన బీఆర్‌ఎస్ నష్టం లేదని.. పార్టీలో ప్రస్తుతం గట్టి కార్యకర్తలు మాత్రమే మిగిలారని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గ స్థాయి బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ మంజుశ్రీ రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. జహీరాబాద్ పార్లమెంట్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి ప్రజలు భ్రమతో ఓట్లు వేశారన్నారు. హామీల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు ఇబ్బందులుపడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను, చేస్తున్న మోసాలను ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు. బీజేపీ పదేళ్ల పాలనలో ప్రజల కోసం ఒక్క పని చేయలేదని.. దేశానికి బీజేపీ చేసింది శూన్యమన్నారు. కులాలు, మతాలను అడ్డం పెట్టుకొని బీజేపీ రాజకీయం చేస్తుందని ఆరోపించారు.ఈడీ, సీబీఐ, ఐటీలను ఉపయోగించి ప్రతిపక్షాలను వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఎంపీలు ఉండి జహీరాబాద్ ప్రాంతానికి చేసింది ఏమీ లేదన్నారు. ఎంపీగా ఉండి స్వార్థం కోసమే.. వ్యాపారాలు చేసుకోవడానికి తప్ప ప్రజల కోసం చేసిందేమీ లేదన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ కుట్రపూరిత రాజకీయాలు



చేస్తున్నాయని మండిపడ్డారు. కార్యకర్తలు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లో పోరాడి గెలిపించాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ వేదికగా జహీరాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. జహీరాబాద్ ప్రాంత ప్రజాల గొంతుకనై పోరాడుతానన్నారు.

# కొప్పుల ఈశ్వర్ 36 గంటల
# రైతుభరోసా దీక్ష ప్రారంభం

**పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లాలో అన్నదాతకు అండగా బీఆర్‌ఎస్ నిలబడింది. పంటలు ఎండుతున్నా పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరికి నిరసనగా మాజీ మంత్రి, పెద్దపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ 36 గంటల రైతు భరోసా దీక్ష చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ భవన్‌లో దీక్ష ప్రారంభించారు. ఆదివారం సాయంత్రం 8 గంటల వరకు కొనసాగనుంది. ఇందులో పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, బీఆర్‌ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. మూడు నెలల కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టకాలం దాపురించిందన్నారు. లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. నష్టపోయిన పంటలకు వెంటనే రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకునేంత వరకు వెనక్కి తగ్గేదిలేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు ఉన్న పరిస్థితులే మళ్లీ వచ్చాయని చెప్పారు. కేసీఆర్ రైతుల పక్షపాతిగా పనిచేశారని, రాష్ట్రంలో రైతులను అభివృద్ధి వైపు నడిపిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో వ్యవసాయం పండుగలా మారింది. పుష్కలమైన నీళ్లు, 24గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుబీమా పథకాలతో సంబురంగా సాగింది. కానీ, కాంగ్రెస్ సర్కారు వంద రోజుల పాలనలో సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా ఎక్కడ చూసినా సాగునీటి గోస తీవ్రమవుతున్నది. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా దాదాపు 10 వేలకు పైగా ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. చేతికి వచ్చే దశలో దెబ్బతిన్నాయి. మున్ముందు పరిస్థితులు మరింత దారుణంగా ఉండనున్నాయి. అయినా ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించలేదు. స్థానికంగా ఉండే పాలకులు కూడా కనీసం కన్నెత్తి చూడలేదు.ఇటు యంత్రాంగం కూడా క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదు. తెలంగాణ తొలి సీఎం



కేసీఆర్ మొన్నటి వరకు రైతులకు ఏ కష్టం రాకుండా చూసుకోగా.. ఇప్పుడు రైతులు పడుతున్న కష్టాన్ని చూసి బీఆర్‌ఎస్ నాయకులు చలించిపోతున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ భరోసానిస్తున్నారు. ఇటీవల మంథని, ముత్తారం, కాల్వశ్రీరాంపూర్, ఓదెల, సుల్తానాబాద్, ధర్మారం, ఎలిగేడు, జూలపల్లి, పెద్దపల్లి మండలాల్లో దెబ్బతిన్న పొలాలను పెద్దపల్లి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం పరిశీలించారు. రైతులకు మేమున్నామని ధైర్యం చెప్పారు.

# ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మరో మంత్రికి ఈడీ
# నోటీసులు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో

**న్యూఢిల్లీ:** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆప్ మరో మంత్రికి ఈడీ తాఖీదులిచ్చింది. సీఎం కేజ్రీవాల్ కేబినెట్‌లో హోం, రవాణా, న్యాయశాఖ మంత్రిగా కైలాశ్ గెహ్లోట్‌కు నోటీసులు పంపింది. శనివారమే విచారణకు రావాలని అందులో స్పష్టం చేసింది. ఇదే కేసులో కేజ్రీవాల్‌ను ఈ నెల 21న ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.గెహ్లోట్ ప్రస్తుతం నజఫ్‌గంజ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. 2021-22 ఢిల్లీ మద్యం పాలసీ డ్రాఫ్ట్‌ను రూపొందించిన ప్యానల్‌లో ఆయన సభ్యుడిగా ఉన్నాడు. తన అధికార నివాసాన్ని



ఆప్ కమ్యూనికేషన్ ఇన్‌చార్జ్ విజయ్ నాయర్ వాడుకోవడానికి అనుమతించాడని, అదేవిధంగా గెహ్లోట్ తరచూ ఫోన్ నంబర్లు మార్చాడని ఈడీ ఆరోపిస్తున్నది. కాగా, ఇదే కేసులో కేజ్రీవాల్ ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. ఏప్రిల్ 1 వరకు ఆయన ఈడీ పరిధిలో ఉండనున్నారు. ఇప్పటికే ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, మాజీ మంత్రి సత్యేంద్ర జైన్, ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ జైలులో ఉన్నారు.

# పెరిగిన ప్యానెల్ ధరలు.. స్మార్ట్ టీవీలు మరింత ప్రియం

**న్యూఢిల్లీ** : స్మార్ట్ టీవీల ధరలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ప్యానెల్ ధరలు పెరగడంతో ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో టీవీల ధరలు పెరిగే అవకాశం ఉన్నదని కౌంటర్‌పాయింట్స్ ఐవోటీ సర్వీస్ వెల్లడించింది. అయినప్పటికీ దేశీయంగా ప్రీమియం మాడళ్లకు డిమాండ్ అధికంగా ఉండటంతో స్మార్ట్ టీవీ దిగుమతులు 9 శాతం మేర పెరిగే అవకాశం ఉన్నదని పేర్కొంది. కస్టమర్ల అభిరుచులు మారుతున్నాయని, ముఖ్యంగా అతిపెద్ద స్క్రీన్ టీవీలకు అప్‌గ్రేడ్ అవుతుండటం ఇందుకు కారణమని పేర్కొంది.

ఆఫ్‌లైన్‌తో పోలిస్తే ఆన్‌లైన్‌లో టీవీల విక్రయాలు దూసుకుపోతున్నాయి. ప్రీమియం మాడళ్లను సైతం ఆన్‌లైన్‌లో చూసి కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలుదారులు ఆఫ్‌లైన్ కంటే ఆన్‌లైన్‌పై నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రీమియం టీవీలకు పెరుగుతున్న డిమాండ్‌తో సరాసరి వీటి విక్రయ ధర కూడా అధికం కాబోతున్నది. దేశ ఆర్థిక పరిస్థితులు నిరాశాజనకంగా ఉండటంతో గతేడాది టీవీల దిగుమతులు 16 శాతం మేర తగ్గిన విషయం తెలిసిందే. దేశీయంగా వినియోగిస్తున్న టీవీల్లో స్మార్ట్ టీవీల వాటా 93 శాతంగా ఉన్నది. ఈ ఏడాది మరింత పెరిగే అవకాశం కూడా ఉన్నదని తన నివేదికలో వెల్లడించింది. 43 అంగుళాల కలిగిన క్యూలెడ్ టీవీలను విక్రయిస్తున్న టీసీఎల్, ఏసర్, కొడక్, థామ్సన్, ఇతర బ్రాండ్లకు కస్టమర్ల నుంచి విశేష స్పందన లభిస్తున్నది.



# ఏఐలో టీసీఎస్ దూకుడు..

## 3.5 లక్షల ఉద్యోగులకు శిక్షణ

**ముంబై** : కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రాధాన్యత అన్ని రంగాల్లోనూ అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో దేశీయ ఐటీ సంస్థలూ ఆ దిశగా అడుగులు వేస్తున్నాయి. ఈ క్రమంలోనే భారతీయ ఐటీ రంగ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్).. జనరేటివ్ ఏఐ స్కిల్స్‌లో 3.5 లక్షల మందికిపైగా ఉద్యోగులకు శిక్షణ ఇచ్చినట్టు శుక్రవారం తెలిపింది. ఈ ఏడాది జనవరిలో 1.5 లక్షల ఉద్యోగులకు శిక్షణ ఇచ్చినట్టు ప్రకటించిన టీసీఎస్.. తాజాగా ఆ సంఖ్య 3.5 లక్షలను దాటేసిందని స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో ఏఐ పరిజ్ఞానం ఉన్న ఉద్యోగులను కలిగిన సంస్థల్లో ఒకటిగా టీసీఎస్ ఎదుగుతోందని ఈ సందర్భంగా విడుదల చేసిన ఓ ప్రకటనలో టీసీఎస్ పేర్కొన్నది. నిజానికి గత ఏడాదే ఏఐ కోసం ఓ బిజినెస్ యూనిట్‌ను ఏర్పాటు చేసి, ఆ ఘనతను సాధించిన తొలి టెక్నాలజీ కంపెనీగా టీసీఎస్ నిలిచింది. ఫ్రెషర్ల నియామకాలు షురూటీసీఎస్ ఫ్రెషర్ల నియామకాలను మొదలు పెట్టింది. మూడు విభాగాల్లో కొత్తవారిని ఉద్యోగాల్లోకి సంస్థ తీసుకుంటున్నది. నింజా, డిజిటల్, ప్రైమ్ కేటగిరీల్లో హైరింగ్‌కు టీసీఎస్ దిగుతున్నది. నిజానికి కరోనా, మార్కెట్‌లో డిమాండ్ లేని కారణంగా ఐటీ సంస్థలు నియామకాల ప్రక్రియను దాదాపుగా పక్కకు పెట్టేసిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో టీసీఎస్.. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లకు కొత్త ఉత్సాహాన్నిచ్చేలా చేస్తుండటం విశేషం. కాగా, ఏప్రిల్ 10 దరఖాస్తులకు ఆఖరు తేదీ. ఏప్రిల్ 26న పరీక్షలుంటాయి. ఈ ఏడాది బీటెక్, బీఈ, ఎంసీఏ, ఎంఎస్సీ, ఎంఎస్ బ్యాచ్ విద్యార్థుల నుంచి కంపెనీ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. ఇదిలావుంటే నింజా కేటగిరీలో వివిధ హోదాలకుగాను వార్షిక వేతన ప్యాకేజీ రూ.3.36 లక్షలు. అయితే డిజిటల్, ప్రైమ్ కేటగిరీల్లో



జీతాలు రూ.7 లక్షలు, రూ.9-11.5 లక్షలుగా ఉండటం గమనార్హం. అయితే ఈ దఫా ఎన్ని ఖాళీలను టీసీఎస్ భర్తీ చేస్తుందన్నది మాత్రం తెలియరాలేదు.

# మెరిసిన బీఎస్ఈ మిడ్, స్మాల్‌క్యాప్..

## ఈ ఆర్థిక సంవత్సరం చిన్న షేర్లదే హవా

**న్యూఢిల్లీ** : బడా షేర్ల కంటే చోటా షేర్లు ఈ ఆర్థిక సంవత్సరం (2023-24) మదుపరులకు ఎక్కువ లాభాలను తెచ్చిపెట్టాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ షేర్లు దాదాపు 62 శాతం వృద్ధిని ప్రదర్శించాయని తేలింది. ప్రధానంగా ఆయా కార్పొరేట్ సంస్థల త్రైమాసిక ఆర్థిక ఫలితాలు బాగుండటంతోనే ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున పెట్టుబడులకు ముందుకొచ్చారని ఈ ట్రెండ్‌ను నిపుణులు విశ్లేషిస్తున్నారు. స్మాల్‌క్యాప్ స్టాక్స్‌పై రిటైల్ ఇన్వెస్టర్లు ఆసక్తి కనబర్చి ఆకర్షణీయ స్థాయిలోనే లాభాలను అందుకోగలిగారని అంటున్నారు. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌ల్లోనూ నికర పెట్టుబడుల రాక లార్జ్‌క్యాప్ కంటే మిడ్, స్మాల్‌క్యాప్ షేర్లలోనే ఎక్కువగా ఉన్నట్టు గుర్తుచేస్తున్నారు. కొత్త ఏడాదిలోనూ..వచ్చే కొత్త ఆర్థిక సంవత్సరం (2024-25)లోనూ స్మాల్, మిడ్‌క్యాప్ సూచీలు జోరు ను ప్రదర్శిస్తాయని స్వస్తికా ఇన్వెస్ట్‌మార్ట్ లిమిటెడ్ ఎండీ సునీల్ న్యాతీ అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే కేంద్రంలో మరో సారి ఈ ప్రభుత్వమే అధికారంలోకి వస్తే మార్కెట్లు మరింత



దూకుడు మీదుండగలవన్నారు. కాగా, వడ్డీరేట్ల పెరుగుదల, అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితులు, లాభాల స్వీకరణ అంశాలు.. మార్కెట్లను ఒడుదొడుకులకు లోను చేయవచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రూ.3.4 లక్షల కోట్లు రాక విదేశీ మదుపరులు భారతీయ మార్కెట్లపై ఈ ఆర్థిక సంవత్సరం అమితాసక్తినే కనబర్చారు. దేశీయ క్యాపిటల్ మార్కెట్లలోకి విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరులు (ఎఫ్‌పీఐ) తెచ్చిన పెట్టుబడులు దాదాపు రూ.3.4 లక్షల కోట్లుగా ఉన్నాయి మరి. ఈ 2023-24లో స్టాక్ మార్కెట్లలోకి సుమారు రూ.2.08 లక్షల కోట్ల పెట్టుబడుల్ని తీసుకొచ్చిన ఎఫ్‌పీఐలు.. రుణ మార్కెట్లలోకి మరో రూ.1.3 లక్షల కోట్ల పెట్టుబడుల్ని పట్టుకొచ్చారు. నిజానికి అంతకుముందు రెండు ఆర్థిక సంవత్సరాల్లోనూ పెట్టుబడుల ఉపసంహరణకే మదుపరులు పెద్దపీట వేశారు. అంతర్జాతీయంగా కేంద్ర బ్యాంకులన్నీ వడ్డీరేట్లను భారీ ఎత్తున పెంచడంతో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి 2021-22లో రూ.1.4 లక్షల కోట్లు, 2022-23లో రూ.37,632 కోట్లు తరలిపోయాయి. అయితే 2020-21లో మాత్రం రికార్డు స్థాయిలో రూ.2.74 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చారు. మళ్లీ ఆ తర్వాత ఈ ఆర్థిక సంవత్సరంలోనే పెట్టుబడులకు ఎఫ్‌పీఐలు ముందుకొచ్చారు. ఇక గత ఆర్థిక సంవత్సరం (2022-23) భారతీయ రుణ మార్కెట్ల నుంచి రూ.8,938 తీసుకున్నారు.

# 55 లక్షల కోట్ల నుంచి 205 లక్షల కోట్లకు అప్పును పెంచేశారు

## : ప్రియాంకా గాంధీ

**న్యూఢిల్లీ:** బీజేపీ నేతృత్వంలోని కేంద్ర సర్కారు 14 లక్షల కోట్ల రుణం తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోందని, ఆ ప్రతిపాదనలను కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ వద్రా తప్పుపట్టారు. దేశ ప్రజలను ఎందుకు అప్పుల ఊబిలోకి నెట్టివేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం,



ఆర్థిక సంక్షోభం పెరుగుతున్నట్లు ఆమె చెప్పారు. ఆర్థిక లోటును పూడ్చేందుకు సెక్యూర్టీలను జారీ చేసి రాబోయే ఆర్థిక సంవత్సరానికి సుమారు 14.13 లక్షల కోట్ల రుణం తీసుకోనున్నట్లు ఇటీవల బడ్జెట్ ప్రసంగంలో మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఆ విషయాన్ని ప్రియాంకా గాంధీ తన ఎక్స్ అకౌంట్‌లో ప్రశ్నించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 14 లక్షల కోట్లు అప్పు తీసుకోవాలని ఆర్థిక శాఖ ప్రతిపాదించిందని, ఎందు కోసం ఆ డబ్బు అని ప్రియాంకా ప్రశ్నించారు.

# ట్రాక్టర్ల బిజినెస్‌కు ఫోర్స్ గుడ్‌బై



**న్యూఢిల్లీ** : ట్రాక్టర్ల వ్యాపారం నుంచి వైదొలుగుతున్నట్లు ఫోర్స్ మోటర్ ప్రకటించింది. కంపెనీ బోర్డు డైరెక్టర్లు శుక్రవారం సమావేశమై ఈ నిర్ణయం తీసు కున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచే వ్యవసాయ ట్రాక్టర్లు, కనెక్టెడ్ యాక్టివిటీ వ్యా పారాల నుంచి వైదొలిగే విషయాన్ని కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. మొబిలిటీ ట్రాన్స్‌పోర్టేషన్, లాస్ట్-మైల్ మొబిలిటీ, సరుకు రవాణా, ప్రీమియం లగ్జరీ ఓఈఎం విడిభాగాలపై ప్రత్యేక దృష్టి సారించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ ఆర్థిక సంవత్సరానికిగాను కంపెనీకి వ్యవసాయ ట్రాక్టర్లను విక్రయించడంతో రూ.182.53 కోట్ల ఆదాయం సమకూరింది.


# తగ్గనున్న బ్యాంకుల ఎన్‌పీఏలు

**ముంబై** : బ్యాంకుల స్థూల నిరర్థక ఆస్తుల విలువ మరింత తగ్గే అవకాశాలున్నాయని కేర్ రేటింగ్ ఏజెన్సీ వెల్లడించింది. 2024-25లో దేశీయ బ్యాంకుల స్థూల నిరర్థఖ ఆస్తుల విలువ 2.1 శాతానికి దిగిరావచ్చునని పేర్కొంది. 2023-24లో 2.5-2.7 శాతానికి తగ్గనున్న ఎన్‌పీఏలు..ఆ తర్వాతి ఏడాదిలో 2.1-2.4 శాతానికి పరిమితం కానున్నదని సంస్థ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. 2013-1లలో 3.8 శాతంగా ఉన్న బ్యాంకుల మొండి బకాయిలు 2017-18 నాటికి 11.2 శాతానికి పెరిగాయి.




దీంతో బ్యాంకుల మొండి బకాయిలపై రిజర్వుబ్యాంక్, కేంద్ర ప్రభుత్వాలు ఆందోళన వ్యక్తం చేయడంతో వీటిని తగ్గించుకోవడానికి పలు చర్యలు తీసుకోవాలని సూచించాయి. గడిచిన ఆర్థిక సంవత్సరంలో పలు బ్యాంకుల ఎన్‌పీఏలు పదేండ్ల కనిష్ఠ స్థాయి 3.9 శాతానికి తగ్గిన విషయం తెలిసిందే. బ్యాంకుల ఆస్తుల నాణ్యత ప్రమాణాలు పెరగడం, మొండి బకాయిలను వసూళ్ల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం కలిసొచ్చింది. రంగాలవారీగా చూస్తే వ్యవసాయ రంగంలో మొండి బకాయిలు 7 శాతానికి తగ్గగా, ఇండస్ట్రియల్స్ రంగంలో 14.1 శాతం నుంచి 4.2 శాతానికి దిగొచ్చాయి.

# బీజేపీ వయనాడ్ అభ్యర్థిపై 242 కేసులు.. శబరిమల నిరసనలకు సంబంధించి 237 కేసులు



**తిరువనంతపురం:** కేరళ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, ఆ పార్టీ వయనాడ్ అభ్యర్థి కే సురేంద్రన్‌పై 242 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఇందులో 237 కేసులు శబరిమల నిరసనలకు సంబంధించినవే కావడం విశేషం. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై వయనాడ్ నుంచి పోటీ చేస్తున్న ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్‌పై నమోదైన కేసుల వివరాలను ఆ పార్టీకి చెందిన వార్తా పత్రిక ద్వారా వెల్లడించారు. 242 కేసులకు సంబంధించిన వివరాలను మూడు పేజీల్లో ప్రచురించారు. అలాగే ఎర్నాకులం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కెఎస్ రాధాకృష్ణన్‌పై కూడా 211 కేసులున్నట్లు అందులో పేర్కొన్నారు. కాగా, కేరళ బీజేపీ అభ్యర్థులైన సురేంద్రన్, రాధాకృష్ణన్, అలప్పుజా అభ్యర్థి శోభా సురేంద్రన్, వటకర అభ్యర్థి ప్రఫుల్ కృష్ణపై నమోదైన కేసుల వివరాలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ శుక్రవారం ట్వీట్ చేశారు. 'భారత్‌లోని కొన్ని ప్రాంతాల్లో జాతీయవాదిగా ఉండటం చాలా కష్టం. ఇది రోజువారీ పోరాటం. కానీ విలువైన పోరాటం. వయనాడ్ బీజేపీ అభ్యర్థి సురేంద్రన్ ఫారం సీ7. ఒక వ్యక్తి%ూ% వందల కేసులు' అని అందులో పేర్కొన్నారు.

## బీజేపీ గేట్లు తెరిస్తే కాంగ్రెస్ సర్కారు 48గంటలుండదు

# : మహేశ్వర్‌రెడ్డి

**ముంబై** :భారతీయ జనతా పార్టీ గేట్లు తెరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 48గంటలు కూడా ఉండదంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహేశ్వర్‌రెడ్డి శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తమతో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆయన స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బీజేపీ ఎమ్మెల్యేలను టచ్ చేస్తే కాంగ్రెస్ సర్కారు కూలడం తథ్యమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న వసూళ్ల చిట్టా తమవద్ద ఉందని.. హైదరాబాద్ డబ్బులు దేశ రాజకీయాల కోసం కాంగ్రెస్ వినియోగిస్తోందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి గతంలో రంజిత్ రెడ్డిపై చేసిన ఆరోపణలు ఏమయ్యాయని ప్రశ్నించారు.



అప్పుడు రంజిత్ రెడ్డి అవినీతి చేశారని చెప్పిన రేవంత్.. ఇప్పుడు ఆయనకే ఎన్నికల్లో ఓటు వేయాలని ఎలా అడు గుతారని నిలదీశారు. రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యేలను టచ్ చేసి చూడండి ఏం జరు గుతు ందో మీకే తెలుస్తుంది అంటూ హెచ్చరికలు జారీ చేశారు. తమ పార్టీ గేట్లు ఎత్తితే 48గం టల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదన్నారు. నితిన్ గడ్కరీ వద్దకు వెళ్లి షిండే పాత్ర పోషి స్తానని కోమటిరెడ్డి అన్నది వాస్తవమని.. అయితే, కోమటిరెడ్డిపై ఎవరికీ నమ్మకం లేదన్నారు.

# జోధ్‌పూర్ లోక్‌సభ స్థానంలో నామినేషన్ దాఖలు చేసిన కేంద్రమంత్రి



**న్యూఢిల్లీ** :లోక్‌సభ తొలి విడత ఎన్నికల నామినేషన్‌ల గడువు ముగియ గానే ఈ నెల 28న రెండో విడత నామినేషన్‌ల ప్రక్రి య మొదలైంది. మొ త్తం 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రెండో విడత లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ లోక్‌సభ స్థానంలో కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నామినేషన్ వేశారు. శనివారం మధ్యాహ్నం తన సన్నిహితులు, అనుచరులతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లిన గజేంద్రసింగ్ షెకావత్.. రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. కాగా, లోక్‌సభ రెండో విడత ఎన్నికలు ఏప్రిల్ 26న జరగనున్నాయి. ఫలితాలను జూన్ 4న వెల్లడించనున్నారు.

## ఆదివాసీ కాంగ్రెస్ రాజాపూర్ మండల్ వర్కింగ్ చైర్మన్ గా విస్లావత్ గోపాల్ నాయక్



**రాజాపూర్ మార్చి 30 :** ఆదివాసీ కాంగ్రెస్ రాజాపూర్ మండల్ వర్కింగ్ చైర్మన్ గా రాజాపూర్ మండలం సింగమ్మగూడ గ్రామపంచాయతీ విస్లావత్ తండాకు చెందిన విస్లావత్ గడ్డం గోపాల్ నాయక్ ను నియమించినట్లు డిసిసి ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ విస్లావత్ లింగం నాయక్ పేర్కొన్నారు. ఆదివాసీ కాంగ్రెస్ రాజాపూర్ మండల్ వర్కింగ్ చైర్మన్ గా తనను నియమించడం పట్ల జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి కి, డిసిసి ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ విస్లావత్ లింగం నాయక్ కు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు ఈ సందర్భంగా విస్లావత్ గోపాల్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు



**బాలానగర్ మార్చి 30 :** రాష్ట్రంలో ఇటీవల ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు బాలానగర్ మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. పరీక్షలు రాసి విద్యార్థులు ఉల్లాసంగా పరీక్ష సెంటర్ నుంచి బయటికి రావడం కనిపించింది. ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా పరీక్షలు ముగిస్తాయని అధికారులు వెల్లడించారు. పది పరీక్షలు రాసిన విద్యార్థులు నెక్స్ట్ ఏంటి అనేటువంటి ప్రశ్న ఉత్పన్నమవుతుందని పేర్కొంటున్నారు.

## మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పెళ్లి రోజును పురస్కరించుకుని అన్నదానం

**అన్నదానం నిర్వహిస్తూ పలువురి మన్ననలు పొందుతున్న బంగారి వెంకటేష్**



**రాజాపూర్, మార్చి 30 :** పలువురి జన్మదిన వేడుకలు, పెళ్లిరోజు వేడుకల శుభ సందర్భంగా జడ్చర్ల పట్టణ శివారులోని శ్రీ సత్యేశ్వర అనాథ మానసిక దివ్యాంగుల సేవా ఆశ్రమంలో అన్నదానం నిర్వహిస్తూ తన సేవా గుణాన్ని చాటుకుంటున్నారు రాజాపూర్ బీఆర్ఎస్ యువత విభాగం మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్. శనివారం జడ్చర్ల మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి వర్యులు డాక్టర్ చర్లకోల్ల లక్ష్మారెడ్డి- శ్వేతారెడ్డిల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆశ్రమంలో అన్నదానం నిర్వహించి మరో మారు తన సేవా గుణాన్ని చాటుకున్నారు. ఆశ్రమంలో ఉన్న అనాథ మానసిక దివ్యాంగులకు, వృద్ధులకు అన్నదానం నిర్వహించేందుకు కృషి చేస్తున్న బంగారి వెంకటేష్ ను ఆశ్రమ నిర్వాహకులు అభినందిస్తున్నారు. తను సేవా గుణాన్ని చాటుకుంటూ ఎన్నోసార్లు ఆశ్రమంలో ఉన్న దివ్యాంగులు, వృద్ధులను గుర్తించి అన్నదానం నిర్వహిస్తున్న బంగారి వెంకటేష్ ను ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. శనివారం మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా అన్నదానంలో పాల్గొన్న వారిలో... ముడా డైరెక్టర్ లు శ్రీకాంత్, ఇంతియాజ్, బీఆర్ఎస్ జడ్చర్ల యువత విభాగం అధ్యక్షులు వల్లూరి వీరేష్, పార్టీ రాజాపూర్ మండల ఉపాధ్యక్షులు రాచమళ్ళ యాదగిరి, పార్టీ యువ నాయకులు శివ ముదిరాజ్, బాలు ముదిరాజ్, విజయ్ కుమార్ మల్లేష్, పురుషోత్తం, రాజేష్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవనది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మహిళలకు పవిత్ర పుష్కర పురస్కారాలు



**షాద్ నగర్ మార్చి 30 :** హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో శనివారం సాయంత్రం జీవనది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పవిత్ర పుష్కర పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని



పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రంగారెడ్డి జిల్లా పరిషత్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్థాయి సంఘం చైర్పర్సన్, కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన మహిళా పురస్కార గ్రహీతులకు జీవనది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పురస్కారాలు అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు.

# మతసామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీక

**- ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



**కూకట్ పల్లి మార్చి 30,** రంజాన్ మాసం పర్వదినాన్ని పురస్కరించుకు ని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని మసీదు లో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయంమని, అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన గంగా జమునా తెహజీబ్ మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని ఎమ్మెల్యే గాంధీ అభిలషిం చారు. రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం, సంస్కారం అలవడుతుందని మతసామరస్యానికి ప్రతీకగా అందరూ కల్సి ఉండాలని, గత ప్రభుత్వం హయాంలో ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, మానిఫెస్టోలో లేని అంశాలను కూడా ప్రవేశపెట్టిందని, ముస్లిం ల సంక్షేమానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టారని, ముస్లిం ప్రజానీకానికి, కెసిఆర్ అండగా ఉన్నారని ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, షాదీముబారక్ పథకం ద్వారా ప్రతి పేదింటి ముస్లిం ఆడపిల్లకు రూ.1 ,00 116లు ఇవ్వడం జరుగుతుందని, మైనారిటీ గురుకుల స్కూల్స్ ను ప్రారంభించారని మైనారిటీ ల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే గాంధీ చెప్పారు. పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని తెలిపారు. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగలకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం, పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

## రైతుల త్రి ఫేస్ కరెంటు సమస్య తీర్చిన జువ్వాడి నరసింగరావు

**కృతజ్ఞతలు తెలియజేసిన ఎకిన్ పూర్ రైతులు**



**కోరుట్ల మార్చి 30** ఆరుగాలం శ్రమించి పంట చేతికి వచ్చే సమయంలో కేవలం యకీన్ పూర్ సబ్ స్టేషన్ పరిధి ఫీడర్ ద్వారా విద్యుత్ కోతలతో మోటర్లు నడవలేని పరిస్థితులలో విద్యుత్ అధికారులను సమయపాలన గురించి పలుమార్లు అడిగినప్పటికీ పై అధికారుల ఆదేశానుసారం అంటూ సంబంధం లేని మాటలు చెబుతూ చేతులెత్తయగా నాలుగు నెలలు కాపాడుకున్న పంట మరో పది రోజులు గడిస్తే గాని పూర్తిస్థాయిలో గింజ బలపడదని ఇందుకోసం విద్యుత్ సరఫరా ఎలాగైనా కావాలని దృఢ సంకల్పంతో మరో దారి లేక పోవడంతో గ్రామ మాజీ సర్పంచ్ ఉరుమడ్ల వెంకటి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ను సంప్రదించగా తక్షణమే స్పందించిన ఆయన డి ఈ తిరుపతి తో మాట్లాడి తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ఎలా విద్యుత్ సరఫరా చేస్తున్నారో అదే విధంగా సరఫరా చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించిన చర్యలు తప్పవని విద్యుత్ అధికారులను ఆదేశించడంతో ఆయన ఆదేశానుసారం రాత్రి వేళల్లో కూడా విద్యుత్ సరఫరా కావడంతో నోటి కాడికి వచ్చిన పంట పూర్తిస్థాయిలో చేతికి వస్తుందన్న ఆనందంతో రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా జువ్వాడి నరసింగ రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలు, రైతులకు సంబంధించిన ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారని ఉరుమడ్ల వెంకటి పేర్కొన్నారు. రైతుల ప్రధాన సమస్య తీర్చి రైతుల పక్షాన నిలబడి విద్యుత్ సరఫరా కావడానికి సహకరించిన నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింహారావు కు ఎకిన్ పూర్ రైతుల పక్షాన ఉరుమడ్ల వెంకటి జువ్వాడి నరసింగ రావు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దైవ చింతనతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుంది

**కేశంపేట జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**

**భక్తిశ్రద్ధలతో పుట్టోనిగూడలో ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి పునః ప్రతిష్ఠ వేడుకలు**



**షాద్ నగర్ మార్చి 30 :** దేవునిపై భక్తి భావంతోనే మనసుకు ప్రశాంతవంతమైన జీవనం అలవడుతుందని,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగాలి కేశంపేట్ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. శనివారం ఈ మేరకు కేశంపేట మండల పరిధిలోని పుట్టోనిగూడ గ్రామంలో దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో కేశంపేట్ మండల జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ... దైవ చింతనతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ దైవ భక్తిని కలిగి ఉండాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో దైవన్నామస్మరణ తగ్గిపోతుందని దాంతో ఒత్తిడి పెరిగి అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. దైవభక్తిని అలవర్చుకుంటే మనసుకు ప్రశాంతతతో పాటు ఎలాంటి వ్యాధులు రాకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి నవీన్, రమేష్, శివకుమార్, శ్రీనివాస్, విష్ణు, రాజు, నందు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో వంశీచంద్ రెడ్డి గెలుపు ఖాయం

**కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకుంట రాజు నాయక్**



**బాలానగర్ మార్చి 30 :** మహబూబ్నగర్ పార్లమెంటు బరిలో నిలిచిన వంశీచంద్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని బాలనగర్ మండలం చింతకుంట తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకుంట రాజు నాయక్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పోటీని తట్టుకొని ప్రతిపక్ష నాయకులు నిలబడి పరిస్థితులు లేవని, వారి ఓటమి తప్పదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు స్వేచ్ఛాయుత పరిపాలన అందిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ వెంటే ప్రజలు ఉన్నారని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని అన్నారని, పాలమూరు పార్లమెంటు స్థానాన్ని వంశీచంద్ రెడ్డి కైవసం చేసుకోబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర కోసం త్యాగం చేసిన ముందు నిలిచిన వ్యక్తిని మాజీమంత్రి ఈటెల రాజేందర్



**కూకట్ పల్లి 30, :** కూకట్ పల్లి నియోజకవర్గం. మూసపేటలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఈటెల రాజేందర్, బిజెపి నేతలు కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, అసెంబ్లీ ప్రబారీ పాపయ్య గౌడ్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, కంటెస్టెడ్ కార్పొరేటర్స్ కృష్ణగౌడ్, కంచి మహేందర్ వివిధ డివిజన్ల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం కొట్లడిన బిడ్డను.ఆర్థిక మంత్రిగా నేను చిన్నతనంలో పడిన బాధ ఇప్పటి పిల్లలు అనుభవించవద్దని సన్నబియ్యం పథకం తెచ్చి కరోనా సమయంలో మంత్రిగా మొట్టమొదటి కరోనా పేషంట్ ను స్వయంగా వెళ్ళి కలిసిన మొదటి మంత్రిగా కష్టకాలంలో అండగా ఉన్నారని తెలిపారు. ప్రధాని మోదీ 2 లక్షల 50 వేల ఇళ్లు అర్బన్ హౌసింగ్ కింద తెలంగాణకు మంజూరు చేస్తే కేసిఆర్ కట్టలేకపోయాడని, 1.75 లక్షల ఇళ్లు కట్టామని చెపుతున్నారని, కట్టినవి పేదలకు ఇవ్వకుండా దర్వాజాలు, కిటికీలు పీక్కు పోతున్నారని, కానీ మోదీ గదేశంలో 4 కోట్ల ఇళ్లు కట్టించారని తెలిపారు. అంతేకాకుండా నరేంద్ర మోడీ 12 కోట్ల టాయిలెట్స్ కట్టించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపారని తెలిపారు. 11 వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ ను 5వ స్థానంలో ఉంచారని, మళ్ళీ అధికారం ఇస్తే మూడవ స్థానానికి తీసుకు వస్తారని అంటున్నారు. ఒకే దేశం ఒకే చట్టం అమలులోకి తెచ్చిన వ్యక్తి నరేంద్ర మోదీ. రామమందిరం నిర్మాణం చేసి మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడారని తెలిపారు. కేసిఆర్ ఎప్పుడూ మాట్లాడినా అన్నిటిలో 1 చెప్పారు. ఇప్పుడూ కాంగ్రెస్ చెపుతుందని అప్పులో కూడా నంబర్ వన్ చేసి వెళ్లారు. ప్రశ్నించే గొంతుకను గెలిపించండే మీరంతా రేవంత్ రెడ్డికి ఓట్లు వేశారు. కానీ రేవంత్ ఎన్నడూ రాలేదు, పట్టించుకోలేదని కానీ ఇప్పుడు వచ్చి నాది అంటున్నాడు. నీదే అయితే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో, మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు గెలవలేక పోయారని అన్నారు. ఈ నియోజకవర్గంలో ఉంటున్న నన్ను ఆదరిస్తేరోడ్లు డ్రైనేజీ వ్యవస్థ బాగు చేస్తా పిల్లల ఉద్యోగాల కోసం పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తానని ముందు తలెత్తుకొని మా ఎంపీ అని చెప్పుకొనేలాపనిచేస్తానని ఈటెల రాజేందర్ హామీ ఇచ్చారు

## ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మిషన్ లెర్నింగ్ కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవం





**కూకట్పల్లి మార్చ్ 30, :** కూకట్పల్లి జెఎన్టియు యూనివర్సిటీలో భారతదేశంలో అతిపెద్ద కాన్ఫరెన్స్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ మిషన్ లెర్నింగ్ ప్రారంభించారు. దీనిని ఏఐ4 సొసైటీ థీమ్ తో భాగస్వాముల సహకారంతో స్వేచ్ఛ అనే రెండు రోజుల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. ఇందులో 2000 మంది పైగా ఐటి నిపుణులు పరిశోధకులు స్టార్టప్పులు, విద్యార్థులతో పాటు ప్రముఖ కంపెనీ నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఏఐ డేస్ వివిధ రంగాలకు చెందిన నిపునులు పాల్గొంటారు. ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం హైదరాబాద్ ను ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ రాజధానిగా మారెందుకు అవకాశం ఉందన్నారు. దీని ద్వారా తెలుగు ఏఐ వాయిస్ అసిస్టెంట్ను ఉపయోగించి రైతులు తమ పొలాల వద్ద ఉన్న బోరు మోటర్ ను చేతితో తాకకుండా ఆన్ ,ఆఫ్ చేసుకోవచ్చున్నారు. దీని ద్వారా కరెంట్ షాక్ తో రైతులు గురికాకుండా కాపాడుకోవచ్చు అని స్వేచ్ఛ సంస్థ డైరెక్టర్ కిరణ్ అన్నారు.

## కార్యకర్త చిత్రపటానికి నివాళులర్పించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, ఈటెల రాజేందర్



**కూకట్ పల్లి మార్చి 30,** బాలానగర్ డివిజన్ లోని నవజీవన్ నగర్ కాలనీకి చెందిన బీజేపీ సీనియర్ కార్యకర్త బక్కారెడ్డి కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శ్రీ ఈటెల రాజేందర్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు తో కలిసి బక్కారెడ్డి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటని అన్నారు.

## గుడ్ ఫ్రైడే ఈస్టర్ సందర్భంగా జెపిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ



**జూలూరుపాడు మార్చి,30:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రములో ఉన్న పేదలకు జెపిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు ఎస్సై జీవన్ రాజు చేతుల మీదగా దుప్పట్లు ఆహారం పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జీవన్ రాజు మాట్లాడుతూ జె పి ఆర్ ట్రస్టు ద్వారా ఇడుపుల రాజు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో జె పి ఆర్ ట్రస్ట్ అధ్యక్షులు ఇడుపుల రాజు, కానిస్టేబుల్ సూర్యం, కృష్ణ , ట్రస్టు సభ్యులు సంతాపురం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టకు ముస్తాబైన ఆలయం



**జూలూరుపాడు ,మార్చి, 30:** జూలూరుపాడు మండలం అనంతారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సువర్చల సమేత అభయ హస్త వీరాంజనేయ స్వామి ఆలయం లో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం జరుగునున్న సందర్భంగా, ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. నేటి నుంచి మూడు రోజులపాటు ప్రత్యేక దైవ కార్యక్రమాలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఇంద్రగంటి శంకర ప్రసాద శర్మ ఆధ్వర్యంలో జరుగునని, ఈనెల నాలుగో తారీఖున విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజ స్తంభ ప్రతిష్ట జరుపబడునని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆలయ కమిటీ వారు గ్రామ పెద్దలకు, ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కులమత బేధాలు లేకుండా ప్రజలందరూ పూజా కార్యక్రమాలు విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనాలని ఆలయ కమిటీ వారు కోరారు.

## బాసర మున్నూరుకాపు వసతి గృహం, నిత్యాన్నధాన సత్రం స్థలం కొనుగోలుకు దాతల విరాళాలు



**ముధోల్. మార్చ్.30.** ప్రసిద్ధ పుణ్య క్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి మాత మందిరం అతి సమీపంలో మున్నూరుకాపు వసతి గృహం, నిత్యాన్నదాన సత్రం కొరకు మూడు రోడ్లుగల స్థలం అందరు కలిసి కొనుగోలు చేసిన సంగతి అందరికి తెలిసిందే. ఇట్టి కొనుగోలుకు విరాళాల సేకరణ ముధోల్ నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ళ రమేశ్ మరియు ముధోల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కుల పెద్దల ఆధ్వర్యంలో జరుగుచున్నది. ఈరోజు ముధోల్ నియోజకవర్గం లోని తానూర్ మండలం లోని మాలంగి గ్రామ మున్నూరుకాపు సంఘం అందించిన విరాళం.
తానూర్ మండలం మాలంగి గ్రామ మున్నూరుకాపు సంఘం తరపున 1,01,000/-ఒక్క లక్ష ఒక్క వేయి రూపాయలు అందించినారు మరియు పొట్నర్సమొల్ల పోశెట్టి %ా%/0 లస్మన్న మాలంగి మాజీ సర్పంచ్ 21,000/-ఇరవై ఒక్క వేయిల రూపాయలు ఇచ్చినారు.
విరాళాలు అందిస్తున్న వారిపై మరియు విరాళాల సేకరణకు సహకరిస్తున్న వారిపై సరస్వతి మాత కృపా కటాక్షములు ఎల్లప్పుడు ఉండాలని ప్రార్తిస్తున్నాను.
ఇట్టి కార్యక్రమంలోముధోల్ నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ళ రమేశ్ తో పాటు ,తాలూకా మున్నూరుకాపు సంఘం కార్యవర్గ సభ్యులు హునగుందే విట్టల్ , బోసి కిషన్ , అట్టాలం దేవిదాస్ , తానూర్ మండల సంఘం అధ్యక్షులు గార్గోట్ పోశెట్టి ,మండల కార్యవర్గ సభ్యులు నాగుల మోహనజి వకీల్ సార్ , లంక గంగాధర్ ,బాశెట్టి శేష నారాయణ, మాలంగి గ్రామ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు శెముడోల్ల సాయినాథ్, ఉపాధ్యక్షులు బర్కం గణపతి , కోశాధికారి బాలాపురం దత్తు ,సభ్యులు చిక్లి పండరి , పుల్లోల్ల గణపతి ,చిక్లి హన్మండ్లు, పోశెట్టి ,ధర్మన్న ,భోజన్న చిన్నన్న , సాయినాథ్ , సాయినాథ్ , పోశెట్టి , గంగాధర్ గార్ల తో పాటు కుల సంఘం పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా అమృతయ్య పదవి విరమణ కార్యక్రమం



**ముధోల్. మార్చ్.30.**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న అమృతయ్య గారి పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నిజామాబాద్ నిజామాబాద్ ప్రాంతీయ సమన్వయ అధికారి అలివేలు వచ్చి అమృతయ్య క్రమశిక్షణ నిబద్ధతకు మారుపేరు అని విద్యార్థుల హృదయాల్లో చెరగని ముద్రవేశారు విద్యారంగంలో 30 సంవత్సరాల పాటు సేవ చేసి పదవీ విరమణ పొందుతున్న అమృతయ్య ని అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శివరాం, వేణుగోపాల్, రమా కల్యాణి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ రెడ్డి, సుమలత, రాజేంద్రప్రసాద్, ప్రేమలత, భాస్కర్ వెంకటేష్ స్టాఫ్ విద్యార్థులు పాల్గొని సమావేశాన్ని దిగ్విజయం చేశారులి

## ములకలపల్లి మండల కాంగ్రెస్ కార్యాలయం లో అఖిల పక్ష నేతల భేటీ

**ములకలపల్లి మార్చి 30 :**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రం లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర. ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు కారం. సుధీర్ మాట్లాడుతూ ఈ రోజు పత్రికలో వచ్చిన రోడ్డు విస్తరణ ను మంత్రి పొంగులేటి వర్గీయులు అడ్డుకుంటున్నారని వార్తను ఖండిచారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ములకలపల్లి మండల సర్వతోముఖాబివృద్ధికి కట్టుబడి ఉందని ఒక నాయకుడి నో వర్గాన్నో దోషి గా చూపించాలని మండలం లో కొంత మంది చేస్తున్న ప్రయత్నాల ను ప్రజలు గమనిస్తున్నారని ములకలపల్లి లో సెంట్రల్ లైటింగ్ పనుల కొరకు రోడ్డు విస్తరణ విషయం లో చిరు వ్యాపారస్తులందరూ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దృష్టి కి తీసుకుపోగా సంబంధిత అధికారులకు 45 అడుగులకు కుదించాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు కాని మండలం లో కొంతమంది నాయకులు పనిగట్టు కొని కాంగ్రెస్ పార్టీ నాయకుల పై విమర్శలు చేయడం సరికాదని అన్నారు ఏది ఏమైనా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నాయకత్వం లో వ్యాపారస్తుల కు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు తెదేపా మండల అధ్యక్షుడు తేళ్ళ చెన్నయ్య మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ నాయకుడైన మెజారిటీ ప్రజల అభిప్రాయాన్ని గౌరవించాలని అన్నారు చిరు వ్యాపారస్తులు అందరూ 45 అడుగులు పరిమితం చేయాలని కోరుతున్నారని అన్నారు బాజాపా మండల అధ్యక్షుడు అనుమోలు శ్రీను మాట్లాడుతూ 45 అడుగుల కు రోడ్డు విస్తరణ కావాలని కోరుతున్న చిరు వ్యాపారస్తు లకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియచేస్తుందని తెపిపారు జె యస్ పి మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్ మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజల ఎటువైపు ఉంటే తమ మద్దతు అటే ఉంటుందని ములకలపల్లి మండల కేంద్రం లో గల మెజారిటీ వ్యాపారస్తులు 45 అడుగుల రోడ్డు విస్తరణ ను కోరుకుంటున్నారు కాబట్టి వారికే జనసేన మద్దతు తెలుపుతుందని తెలిపారు అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ మాట్లాడుతూ ఈ రోజు పత్రికలో వచ్చిన కథనాలు బాదకరమని మంత్రి పొంగులేటి అనుచరులు అంటూ కాంగ్రెస్ నాయకులపై చేసిన ఆరోపణలు సరికాదన్నారు. మండలం లో గత పది సంవత్సరాల కెసిఆర్ ప్రభుత్వం లో లేని నిబంధనలు ఒక్కసారి గా ఎందుకు గుర్తువచ్చాయి అన్నారు. పొత్తులేనిదే పోద్దుపొని మీకు పూటకో పార్టీ తో పొత్తులు పెట్టుకొని బ్రతకలేని మీరుమమ్మల్ని పూటకో పార్టీ మారే వాళ్ళు అంటూ ఏద్దేవా చేయడం హాస్యంగ మరియు సిగ్గుగా అనిపిస్తున్నది అసెంబ్లీ సాక్షి గా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన లో సభలో లేని కమ్యూనిస్టు నాయకుల అభిప్రాయాలు సైతం తీసుకుంటామని తెలిపిన విషయాన్ని గుర్తు చేసారు కాని మండలం లో కొంత మంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు తీరు విచారకరమన్నారు అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుందన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపి డాక్టర్ గాడి తిరుపతి రెడ్డి ఉప సర్పంచ్ శనగపాటి అంజి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జహీర్ శ్రీరాముల నాగేశ్వరరావు ఆర్యవైశ్య నాయకులు ఓబులసెట్టి ప్రభాకర్ వింజరపు ఉమేష్ దుగ్గి సంపత్ అత్యం సాయి పొన్నూరు హరి తదితరులు పాల్గొన్నారురు వ్యాపారుల జీవితాల తో ఆడుకోవడం సరికాదు

## రజకుల ఆరాధ్య దైవం మడేలయ్య ఈధేమ్మ ఆలయ శంకుస్థాపన

### ఆలయ నిర్మాణానికి భూమి పూజ





**అన్నపురెడ్డిపల్లి మార్చి30 //** అన్నపురెడ్డిపల్లి మండల పరిధి లోని పెంట్లం గ్రామంలోరజకుల ఆరాధ్య దైవమైనటువంటి మడేలయ్యా ఈధేమ్మా ఆలయ నిర్మాణం కు రజక కులస్తులు భూమి పూజ , శంకుస్థాపన కార్యక్రమం శనివారం చేపట్టారు. మడివెల్ మాచయ్యా ఆలయ నిర్మాణం కు భూమి పూజ, శంకుస్థాపన అనంతరం మడివేలు మాచయ్య భార్యా ఈధేమ్మా విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవ ప్రారంభోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయాలని అని ఆలయ నిర్మాణం కి ఈదూరి మధుసూదన్ రావు కుమారుడు దేవి బాల కిరణ్ (బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు) దేవాలయ నిర్మాణం కు భూ వితరణ తో రజక సంఘం కుల దైవమైన ఈదెమ్మ గుడి నిర్మాణం కు రజకులు కల నెరవేరింది. అని భూమి ని కేటాయించిన గ్రామ పెద్దకు రజక కులస్తులకు హర్ష భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు ఈలప్రోలు వీరా రాఘవులు,ఈలప్రోలు నాగ భూషణం, పావురాల ఉపేందర్, గోనెల చిన్నారి, గోనెల నాగేశ్వరరావు, పిచ్చయ్య, బోలె కృష్ణయ్య, చినబోయిన వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం



**మట్టపల్లి మార్చి 2024** మట్టపల్లి గ్రామంలో నిర్వహించిన నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశానికి విచ్చేసిన అతిథులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ లిదీపా దాస్ మున్సి , మంత్రులు లితుమ్మల నాగేశ్వరరావు , కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాజీ సి ఎల్ పి నేత కుందూరు జానారెడ్డి లి, మరియు పలువురు సీనియర్ నాయకులకు ఘన స్వాగతం పలికిన మిర్యాలగూడ శాసనసభ్యులు లిబత్తుల లక్ష్మారెడ్డి .. అలాగే ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి 70 వేల మెజారిటీతో లికుందూరు రఘువీర్ రెడ్డి లి ఘన విజయం అందిస్తామని అన్నారు .. అనంతరం నాయకులతో కలిసి పోస్టర్ అవిష్కరణ చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయ అభివృద్ధి పనుల్లో అవినీతి

**గత పాలకమండలి నిధుల కుంభకోణం**
**దాసారం గుట్ట రోడ్డు కు రూ 4.5 కోట్లు దుర్వినియోగం**
**55 గదుల, క్యూ కాంప్లెక్స్ గుత్తేధార్ నుంచి మాజీ చైర్మన్ కు భారీగా ముడుపులు**
**ప్రస్తుత చైర్మన్ సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**
**సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి**



**కొమురవెల్లి :** కొమురవెల్లి మల్లన్న ఆలయం వద్ద గత పాలకమండలి అధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులలో భారీ అవినీతి జరిగిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి ఆరోపించారు. శనివారం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు బడ్డిపడగ కిష్టారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకమండలి ఆధ్వర్యంలో చేపట్టిన, 55 గదులు, క్యూ కాంప్లెక్స్, దాసారం గుట్టపై కి వేసిన రోడ్డు పనుల్లో భారీ అవినీతి జరిగిందని కాంట్రాక్టర్ నుండి ఆలయమాజీ చైర్మన్ కు భారీగా ముడుపులు ముట్టాయని ఆరోపించారు. పనుల కాంట్రాక్టులకు సంబంధించిన ఫైళ్ల పై ఆలయ ఈవో కు సంతకం చేసే అథారిటీ ఉంటుందని, కానీ అందుకు భిన్నంగా మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అండదండలతో మాజీ చైర్మన్ అ ఫైళ్ల పై సంతకాలు చేయాలని ఫైళ్లను తన దగ్గర పెట్టుకొని కాంట్రాక్టర్ నుంచి డబ్బులు వసూలు చేశాడని ఆరోపించారు. భక్తులు హుండీల్లో వేసిన కానుకల డిపాజిట్లను అభివృద్ధి పేరుతో విడిపించి గత పాలకమండలి కోట్ల రూపాయలు వృధా చేసిందని మండిపడ్డారు. ఆలయ భూముల నుండి మట్టి తవ్వి దాసారం గుట్టకు పోసి రూ.4.5 కోట్లు మల్లన్న సొమ్ములు పట్ట పగలు కొట్టేసారని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ చైర్మన్ చేసిన అవినీతి అక్రమాలను, ప్రస్తుత చైర్మన్ పట్టించుకోకపోవడంపై ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గత పాలకమండలి చేపట్టిన అన్ని అభివృద్ధి పనులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లా కమిటీ సభ్యులు తాజామాజీ సర్పంచ్ తాడురి రవీందర్,మండల నాయకులు తేలు ఇస్తారి, తాడురి మల్లేశం, నిల బిక్షపతి , చింతల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన వరంగల్ కురుమ సంఘ నాయకులు

**మల్కాజ్గిరి :** వినాయక నగర్ కురుమ సంఘం నాయకుడు జోగు కుమారస్వామి పద్మ దంపతుల పుత్రుడు జోగు సంతోష్ కుమార్ శ న్విత నూతన వధూవరులను ఆశీర్వదించిన వరంగల్



కురుమ సంఘ నాయకులు కోరే కృష్ణ వరంగల్ ఉమ్మడి జిల్లా తెలంగాణ చరిత్ర బ్యూరో మాడిశెట్టి మురళి నూతన వధూవరును ఆశీర్వదించినారు తెలంగాణ చరిత్ర హైదరాబాద్ న్యూస్ ఈ కార్యక్రమంలో జోగు వెంకటేష్ రమా జోగు శ్రీనివాస్ లక్ష్మీ గారు కోరే మల్లేశం కుండే దిలీప్ ఎర్ర రాజేష్ మంగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కె యం ప్రతాప్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ కౌన్సిలర్ బొబ్బరంగారావు



**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ ప్రజలకు మేలు చేసే ప్రభుత్వంతోనే మేము సైతం నడుస్తామని మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు అన్నారు..ఇటీవల ఆయన బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు...శనివారం ఆయన సిపిఆర్ కాలనీలో, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,కె.యం. ప్రతాప్ ని,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,,యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ప్రతాప్ బొబ్బరంగారావును పార్టీలోకి ఆహ్వానిస్తూ, పలు సూచనలు చేశారు. నాటినుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతో మాత్రమే పేదల అభివృద్ధి సక్రమంగా జరుగుతుందని తెలిపారు. కేవలం కాంగ్రెస్ పార్టీలో మాత్రమే రైతులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు ప్రతి ఒక్కరికి మర్యాద దక్కుతుందని తెలియజేశారు...లోక్ సభ ఎలక్షన్స్ కు ముందుగానే బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు ఉంటాయని ఆయన అన్నారు. మరో 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి తిరుగు ఉండదని ఆయన జోస్యం చెప్పారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజిలి కృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, బాలరాజ్, గార శ్రీనివాస్, బిజిలి శంకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI Title Code: TELTEL12270, Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com
RNI NO : TELTEL/2023/86487